ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

జూన్ 18, 2006



అడ్రస్‌లేని ఉత్తరాలు

హ్యాపీ బర్త్ డే

(18.6.2006 నుండి 24.6.2006 వరకు)

టి. విపిన్
1సం॥, జూన్-18
సునీత-భాస్కరరెడ్డి
బడంగ్‌పేట్-హైదరాబాద్

పూర్వజ్‌రెడ్డి
1సం॥, జూన్-19
విజయలక్ష్మి-ప్రభుదాస్‌రెడ్డి
ఎల్.బి. నగర్-హైదరాబాద్

టి. తేజ-రచిత
4సం॥, జూన్-20-2సం॥, జూన్-19
తండవలక్ష్మి-రంగారావు
దరిశి-ప్రకాశం

రాహుల్
2సం॥,జూన్-2004
రజిని-చైతన్య
భద్రాచలం-ఖమ్మం

సంతోష
7సం॥,జూన్-22
మహేశ్వరి-శ్రీనివాస్‌రావు
తాళ్లపాలెం-విశాఖ

మౌనిక(బన్ని)
1సం॥, జూన్-24
లక్ష్మి-శంకర్
మైలారం-నిజామాబాద్

జె.డింపుల్
జయంతి-రాజు
మండిబజార్-వరంగల్



డి. అక్షర
5సం॥,జూన్-24
కృష్ణ
ఆదిలాబాద్

స్రవంతి
3సం॥,జూన్-22
లక్ష్మి-శంకర్
మైలారం-నిజామాబాద్

అద్భుత
జూన్-24
మంజుల-సునీల్
పరకాల-వరంగల్

సాయి చరణ్
1సం॥, జూన్-2005
పద్మ-సోమనర్సయ్య
వరంగల్

ఎం.సంతోష్
6సం॥, జూన్-20
అంజలి-మారుతి
విజయనగరం

టి. కల్యాణి
సునీత-నర్సింగరావు
మేడ్చల్-రంగారెడ్డి

జి. వంశీ
7సం॥, జూన్-1999
సంతోషికుమారి-శ్రీనివాస్
కాపువాడ-కరీంనగర్

కె. ప్రిన్సీ
4సం॥, జూన్-2002
మణి-యుగంధర్
ఖమ్మం

యు. క్రాంతి
5సం॥, జూన్-2001
శాంతకుమారి-రామరాజు
విజయవాడ-కృష్ణా

ఎం. అక్షర
1సం॥,జూన్-2005
అరుణ-మంగయ్యగౌడ్
మునగాల-నల్లగొండ

టి. షైనీ
1సం॥,జూన్-2005
పల్లవి-వెంకటేశ్వర్లు
హన్మకొండ-వరంగల్

ఆధునిక వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలి...

ఇవాళ సమాజంగురించి
ఆలోచించడం తగ్గింది. పాతతరం సమాజం
మొత్తాన్ని అభివృద్ధి చేసుకోవాలనుకునే వారు. ఉదాహరణకు
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వపరంగా ప్రజల సహకారంతో
ఎన్నో భారీ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. కానీ ప్రస్తుతం ప్రతి ఒక్కరూ
తామొక్కరమే ఎదగాలనే కాంక్ష పెరిగింది. మనం మారడం తప్ప
కాదు. అయితే అదే సమయంలో సమాజ అభివృద్ధిలో
పాలుపంచుకోవాలి. ఈ రెండూ ఒకేసారి జరగాలి. ఈ తరం పిల్లలు
చాలా తెలివైనవారు. నాలెడ్జ్ బేస్ ఎక్కువే. వీరికి ఎన్నో అవకాశాలు
ఉన్నాయి. విద్యావంతులైన, అపార మేధస్సు కలిగిన యువతను
మనం చూస్తున్నాం. వీరి శక్తిసామర్థ్యాలను పూర్తిగా
వినియోగించుకుంటే మనదేశం చాలా అభివృద్ధి చెందుతుంది.
ఉపయోగించకుండా వీరిని వదిలేస్తే సమస్యలు తలెత్తే
అవకాశాలున్నాయి. ఆధునిక వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందింది.
వైద్య అభివృద్ధికి ప్రజలు, ప్రభుత్వం, పార్టీలు ఒక అవగాహనకు
రావాలి. అందరికీ ఆధునిక వైద్యం
అందుబాటులో ఉండేలా చేయాలి.

మన అతిథి గురించి...

పేరు	:	దాసరి ప్రసాదరావు
పుట్టింది	:	10.08.1948
స్వస్థలం	:	కొప్పోలు, ప్రకాశం జిల్లా
విద్య	:	ఎంబిబిఎస్, ఎంఎస్ (జనరల్ సర్జరీ), ఎం.సిహెచ్ (గుండె శస్త్ర చికిత్స) ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
వృత్తి	:	డైరెక్టర్, నిజాం వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్.
నచ్చిన వ్యక్తులు	:	నా దగ్గరకు వచ్చే రోగులు.
నచ్చని అంశం	:	పొగడ్తలు
బలం	:	అనుకున్న పని చేయడానికి ప్రయత్నించడం
బలహీనత	:	అందర్నీ నమ్మడం
మరచిపోలేని సంఘటనలు	:	2001లో రాష్ట్రపతి చేతులమీదుగా పద్మశ్రీ అందుకోవడం. 1985లో హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా గుండె బైపాస్ సర్జరీ చేయడం.
అలవాట్లు	:	పుస్తక పఠనం
ఆదర్శం	:	మా అమ్మగారు
ఆశయం	:	ఆధునిక వైద్యం అందరికీ అందుబాటులో ఉండేట్లు చేయడం

ఈ సంచికలో... ఇంకా...

టపా ... 2
టర్నింగ్ పాయింట్ ... 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
క్యాంపస్ ఛాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
మనమూ మన నమ్మకాలు... 20

ఇలా వుందామా... 7
ప్రజ్ఞ

కథ 18
త్యాగం

సీరియల్ 8
తెలుగుగడ్డ

ఆరోగ్యం ... 17
అవీ..ఇవీ ... 21
మనసా... తెలుసా ... 22
విజ్ఞాన వీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

విజ్ఞానదాయకం

జూన్ 4వ తేదీ సంచికలో కవర్‌స్టోరీగా రుతుపవనాలపై వచ్చిన ప్రత్యేక కథనం విజ్ఞానదాయకంగా ఉంది. ఏ కాలంలో ఏ పవనాలవల్ల ఎంతెంత వర్షం పడుతుందో చక్కగా వివరించారు. సైన్స్ తెలియనివారికి వర్షాలెలా కురుస్తాయో సులభంగా అర్థమయ్యేలా రాయడం బాగుంది. సమాచారానికి సరిపడ్డట్టుగా ఫొటోలు బాగున్నాయి. కొత్తగా యూనివర్శిటీకెళ్లిన విద్యార్థులెలా మెలగాలనేదాని గురించి క్యాంపస్‌ఛాట్‌లో ఇచ్చిన సీనియర్ల టిప్స్ ఉపయుక్తంగా ఉన్నాయి.

అన్నే వెంకటకృష్ణారావు,
గన్నవరం, కృష్ణాజిల్లా.



'పావు' కథ వెరైటీగా...

కొరంపూడి వెంకట రామ్‌దాస్ రచించిన 'పావు' కథ చాలా వెరైటీగా వుంది. ఇందులో కొన్ని సందర్భాల్లో అమాయకులు పావులుగా మారే వైనాన్ని చక్కగా చిత్రించారు. ఇద్దరు శత్రువుల మధ్య నెలకొన్న విరోధం ఓ పసివాడి జీవితంపై పడిన ప్రభావం... ఆకట్టుకునేలా రాశారు.

చైతన్య,
జలగావ్, మహారాష్ట్ర.

సంకల్పం...

సంకల్పం మంచిదైతే సమాజం తప్పక సహకరిస్తుందని మన అతిథి జానుమద్ది హనుమచ్ఛాస్త్రిగారు చెప్పిన పలుకులు చదవడానికి బాగానే ఉన్నా ఆచరణలో చాలావరకు సాధ్యంగాక నిరాశకు గురిచేస్తుంది. రానురాను సమాజంలో సేవాభావం తగ్గిపోతోందనేది పచ్చినిజం.

- సిహెచ్.సౌజన్య, కాజీపేట.

కార్టూన్లు భలే...!

స్నేహలో వచ్చే కార్టూన్లు చాలా బాగుంటున్నాయి. దీని కోసం ప్రత్యేకంగా ఒక పేజీ పెడితే బాగుంటుంది. కనీసం కార్టూన్ల సంఖ్య అయినా పెంచండి. ఇళ్లస్థలాల గురించి వేసిన కార్టూన్లు వాస్తవ పరిస్థితిని తేటతెల్లం చేశాయి. జోక్సు కూడా కొనసాగితే బాగుండు

రాజేష్,
జాహ్నవి,
అనంతపురం

డైరీలా...

సినిమా కబుర్లలో రాళ్ళపల్లిగారు చెప్తోన్న విశేషాలు ఆసక్తికరంగా వున్నాయి. ఆయన జీవితంలో జరిగిన సంఘటనలను డైరీలో రాసుకున్న మాదిరిగా ప్రోదిచేసి మనకందించడం అభినందనీయం.

రవితేజ, గరివిడి, విజయనగరం.

రుచి రుచిగా...

రుచి శీర్షిక చదువుతుంటేనే నోరు ఊరించేలా, రుచిగా వుంది. ఇలాగే ఇంకెన్నో కొత్త కొత్త వంటలగురించి భవిష్యత్తులో ఇస్తారని ఆశిస్తాను.

సృజన, న్యూఢిల్లీ.

గుర్తింపు

ఎవరైనా సరే తాము చేసిన మంచిపనిని గుర్తించాలనుకుంటారు. ఆ గుర్తింపు లేదా ప్రశంస ఎంత ఊరటను, ఉత్తేజాన్ని ఇస్తాయో మనందరికీ తెలిసిందే. ఈ అంశాన్నే 'ప్రోత్సాహం' పేరుతో చక్కగా రాశారు.

ఎస్. రాధారాణి,
వరంగల్.

దర్పణం

నోరున్నవాళ్లదే రాజ్యం అనే నానుడికి దర్పణం పట్టినట్టుగా వుంది జానకీబాల రాసిన 'నీతిన్యాయం'. తలుపులేసి కొడితే పిల్లి కూడా పులి అవుతుందన్నట్లు నిత్యం తులశమ్మ దౌర్జన్యం చూసిన వాడలోనివాళ్ళలో విప్లవం రావడం సహజ పరిణామం. పేరుకు తులశమ్మే అయినా కలుపుమొక్కలాంటిదంటూ ముగించారు. ఈ కథనం ఆసాంతం ఆసక్తికరంగా వుంది.

వి. రోహిత, సికింద్రాబాద్.

అవకాశం

'మనసా తెలుసా' శీర్షికను మార్చినందుకు అభినందనలు. ఇలా ప్రశ్నలు - జవాబులు' రూపంలో ఇవ్వడమే బాగుంది. దీనివల్ల ఎన్నో సమస్యలకు సూటిగా సమాధానాలు దొరికే అవకాశముంది.

వై. శేఖర్,
తిరుపతి.

అవీ ఇవీ... వద్దు

అవీ ఇవీ అనే శీర్షిక పేరు బాగాలేదు. ఆ పేరు స్థానంలో కారప్పూస లాంటి మరేదైనా సరదా ధ్వనించే శీర్షికైతే బాగుంటుంది.

నాగరాజు, చిత్తూరు.

శోచనీయం

'దేవుడొస్తాడు' అంటూ పూనకాల గురించి రాసిన కథనం ఆసక్తికరంగా వుంది. పెద్దలు తమ స్వార్థంతో పిల్లల్ని కూడా ఇటువంటి మోసాల్లోకి దించడం శోచనీయం. జోక్స్ బాగుంటున్నాయి.

టి. రామ్మోహన్, కందుకూరు.

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

3728

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

వకుళాభరణం రామకృష్ణ

మైసూర్ టైగర్ టిప్పుసుల్తాన్

మొఘల్ సామ్రాజ్య పతనం, 1707లో ఔరంగజేబు మరణంతో ఆరంభమైంది. శక్తిమంతుడైన మొఘల్ చక్రవర్తి లేకపోవడంతో, దేశంలోని వివిధప్రాంతాలు తమ స్వతంత్రాన్ని ప్రకటించుకున్నాయి. ఇవి ప్రాంతీయ స్వతంత్ర రాజ్యాలుగా ఖ్యాతిగాంచాయి. వాటిలో ముఖ్యమైనవి బెంగాల్, అయోధ్య, హైదరాబాద్, మైసూర్ మొదలైనవి. దక్షిణ భారతంలో ముఖ్యమైన రాజ్యంగా ప్రసిద్ధి కెక్కిన మైసూర్‌కు 1761లో హైదరలీ రాజయ్యాడు. విద్యాబుద్ధులు లేని హైదరలీ, మైసూరు రాజుల కొలువులో, వారి సైన్యంలో చిన్నపాటి అధికారిగా చేరి, తెలివితేటలతో, సైనికపాటవంతో, పట్టుదలతో పైకొచ్చాడు. దిండిగల్ ప్రాంతానికి ఫౌజుదారుగా ఉంటూ, మైసూర్ రాజ్యాధిపతులు నంజరాజు, దేవరాజులను తొలగించి, అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. శ్రీరంగ పట్నాన్ని రాజధానిగా చేసుకుని, ఆంగ్లేయుల అధికారాన్ని అంగీకరించక, వారిని ఎదిరించడానికి ఫ్రెంచివారితో స్నేహ సంబధాలను ఏర్పర్చుకున్నాడు. ఇది ఆంగ్లేయులకు కంటక ప్రాయమైంది. మైసూర్ అధీనంలో ఉన్న కర్నాటక ప్రాంతాన్ని, మద్రాసు పట్టణంతో సహా ఆక్రమించుకుని, తద్వారా హైదరలీని బలహీనపరచి లొంగదీసుకోవాలని ఆంగ్లేయులు చేసిన ప్రయత్నం ఫలించలేదు.

ఇక, ఆంగ్లేయుల కుతంత్రాలు, జిత్తులమారి ఎత్తులు, విభజించి పాలించు విధానాలు మొదలయ్యాయి. మైసూర్ రాజ్యానికి సరిహద్దుల్లో బలంగా ఉన్న రాజ్యం హైద్రాబాద్. అది నిజాంల ఏలుబడిలో ఉంది. ఆంగ్లేయులు వల పన్నారు. హైదరాబాద్ నవాబుతో మంతనాలు జరిపారు. నెమ్మదిగా తాము ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతి అనే ఒడంబడికలోకి అతడిని తెచ్చుకున్నారు. దాని ప్రకారం తమ అనుమతి లేకుండా నైజాం నవాబు ఎవవరితోనూ సంధి చేసుకోడానికి, లేదా యుద్ధంలో పాల్గొనడాన్కి వీల్లేదు. ఆ అవకాశంతో ఆంగ్లేయులు మైసూరుపై యుద్ధాలకు సమాయత్తమయ్యారు.

ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటుంది. దక్షిణ భారతదేశంలో తమ ఆధిపత్యాన్ని ఎదుర్కొని నిలవగలిగిన సత్తా ఒక మైసూరు రాజ్యానికే ఉంది. దాన్ని ఓడించడం అంత సులభం కాదని ఆంగ్లేయులకు తెలుసు. హైదరలీ పటిష్టమైన, సుశిక్షితమైన సైన్యాన్ని తయారుచేశాడు. అంతేకాక మైసూరుని ఆక్రమించందే ఆంగ్లేయుల సార్వభౌమత్వానికి నిండుతనం చేకూరదు. భారతదేశంలో రాజపుత్ర రాజ్యాలు అనైక్యతతో బలహీనపడి ఉండగా ఒక మహారాష్ట్రులు మాత్రమే పీష్వాల నాయకత్వంలో ఆంగ్లేయులను దీటుగా ఎదుర్కొనే స్థితిలోఉన్నారు. మైసూరు రాజ్యానికి మహారాష్ట్రులు సహాయం చేయనీయకుండా దూరంగా ఉంచి, హైదరలీపై యుద్ధాన్ని ప్రకటించారు ఆంగ్లేయులు. నిజానికి మైసూరుపై ఆంగ్లేయులు మొత్తం నాలుగు యుద్ధాలు చేయాల్సివచ్చింది. మొదటి రెండు యుద్ధాలు హైదరలీతో జరగ్గా, రెండోయుద్ధంలో హైదరలీ మరణించాడు.

హైదరలీ కుమారుడు టిప్పుసుల్తాన్ మైసూర్ రాజ్యాభిషిక్తుడయ్యాడు. ఇతడు తండ్రిని మించిన తనయుడు. గొప్ప సైనికుడిగా యుద్ధాల్లో ఆరితేరినవాడు. వ్యక్తిగతంగా బలసంపన్నుడు. క్రూరజంతువులను వేటాడ్డంలో దిట్ట. అమాంతంగా పులిపై దూకి, పోరాడి చంపడంలో పేర్గాంచిన టిప్పుసుల్తాన్ మైసూర్ టైగర్‌గా ఖ్యాతినొందాడు. సైన్యాన్ని పునరుద్ధరించడంలో ఫ్రెంచివారి సహాయం తీసుకుని, మైసూరు రాజ్య సైన్యం పేరు చెపితే శత్రువుల గుండెలవిసిపోయేలా తీర్చిదిద్దాడు. ఆర్థికంగా మైసూరును అభివృద్ధిచేశాడు. వ్యవసాయంలో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టడం, పారిశ్రామికంగా ఐరోపాదేశాల వత్తాసుతో మైసూరు రాజ్యాన్ని అభివృద్ధి పర్చాడు. మతసామరస్యాన్ని తు.చ తప్పకుండా పాటించి హిందూ దేవాలయాలకు ఉదారంగా ధన సహాయం చేశాడు. హిందువులకు కొలువులో పెద్ద ఉద్యోగాలిచ్చి ప్రతిభకు పెద్దపీట వేశాడు. దీంతో టిప్పు సుల్తాన్ ప్రజారంజకపాలకుడిగా ప్రసిద్ధికెక్కాడు.

టిప్పుసుల్తాన్ కేవలం తన రాజ్యాన్ని కాపాడుకోవడంకోసమే ఆంగ్లేయులపట్ల వైరం పెంచుకోలేదు. అక్రమంగా భారతదేశాన్ని ఆక్రమించి, సంపదను తమ

దేశానికి తరలించుకుపోతూ, ప్రజల్ని పీడిస్తున్నవారి విధానాల్ని ఆమోదించలేకపోయాడు. ఆంగ్లేయులను దేశం నుండి తరమాలని దీక్షపూనాడు. ఈ కర్తవ్య నిర్వహణలో అవసరమైతే (అప్పుడు ఫ్రాన్స్‌లో విజయవంతంగా ముందుకు దూసుకుపోతున్న) నెపోలియన్ సహాయం తీసుకోడానికూడా వెనుకాడలేదు. ఇంతలో మూడో మైసూర్ యుద్ధం జరగడం, అందులో టిప్పుసుల్తాన్ ఓడిపోయి, సగం రాజ్యం కోల్పోవడం జరిగిపోయింది. కానీ టిప్పు లొంగిపోలేదు. తిరిగి తన సైన్యాన్ని కూడగట్టుకొని, తుదిపోరాటానికి సిద్ధమయ్యాడు. 1799లో నాల్గవ మైసూరు యుద్ధం భీకరంగా జరిగింది. బ్రిటీష్ సైన్యాధిపతి వెల్లస్లీ లొంగిపొమ్మని హెచ్చరించాడు. లొంగిపోయి దాసోహమంటే, మైసూరు రాజ్యానికి అధిపతిగా కొనసాగేందుకు అనుమతిస్తానని చెప్పినా టిప్పు అంగీకరించలేదు. నైజాం నవాబు, మహారాష్ట్రులు, సహాయం చేయనిరాకరించి ఆంగ్లేయులను సమర్థించగా ఒంటరిగా పోరాడి ధీరుడిగా మరణించాడు. దీంతో ఆంగ్లేయుల అధికారానికి అడ్డు లేకుండాపోయింది. మొత్తం దేశం దాసోహమనే స్థితికొచ్చింది. ఒకవేళ నాల్గవ మైసూరు యుద్ధంలో టిప్పు గెలిచి ఉంటే..? దేశ చరిత్ర పూర్తిగా వేరే మార్గంలో నడిచేదా? 1800 కల్లా ఆంగ్లేయుల దాస్యంనుండి దేశం విముక్తి పొందేదా? చరిత్రలో సమాధానం దొరకని ప్రశ్నలివి. అందుకే, చరిత్ర అనూహ్యంగా మలుపు తిరుగుతూ ముందుకు సాగిపోతుంది.

*

మా భూమిగా మార్చుకునే అవకాశాలు ఉన్నాయా?

మా తాతయ్య గారికి 39 సంవత్సరాల క్రితం డి ఫారం పట్టాపై ప్రభుత్వం వారు కొంత భూమిని మంజూరు చేశారు. అప్పటి నుండి నేటి వరకు మా స్వాధీనంలో ఉంచుకొని దానిపై వచ్చిన ఫలసాయంతో జీవనం సాగిస్తున్నాము. ప్రతి సంవత్సరం పన్నులు చెల్లించి రసీదులు పొందుతున్నాము. దానిపై సర్వహక్కులు పొంది మా భూమిగా మార్చుకునే అవకాశాలు ఉన్నాయా? లేదంటే వారసత్వంగా అనుభవించవలసినదేనా? ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లి చేయవలసి ఉంది. దీనిపై ప్రభుత్వం వారికి రాసినట్లయితే ప్రయోజనం చేకూరుతుందా? అంతకుమించిన ఆస్తి ఏమీ లేదు. తమరు తగిన సలహా ఇవ్వవలసినదిగా వినయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను.

శరత్ రాజ్, గరికబంద

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

ప్రభుత్వ భూములకు సంబంధించి మీకు ఇచ్చిన పట్టా కాగితాలలోనే షరతులు విధించి పట్టా ఇవ్వడం జరుగుతుంది. ఆ షరతుల్లో మీకు అనుభవించే ఉంటుందే గానీ అమ్ముకునే హక్కు ఉండదు. మీకున్న ప్రత్యేక కారణాలు చూపించి మీరు జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోండి. వారి నుండి అనుమతి లభిస్తే అమ్ముకోవచ్చును. కానీ వారు కూడా అనుమతి ఇచ్చే అవకాశం లేదు. ఒకసారి ప్రయత్నించి చూడండి.



ఇంటి సంగతులు

రుక్మిణి

తృప్తి

నా కోరిక ఈరోజే తీరింది. కోరికంటే అదేదో పుట్టుకతోనే పుట్టింది కాదు. ఈమధ్యనే ఎదురింటి బ్యాంకు సరళా, పక్కింటి హిడింబి పిన్నీ ఉన్నట్టుండి కూడబలుక్కున్నట్లుగా ఓపని చేశారు. ఇద్దరూ కలసి మెయిన్‌రోడ్డులో వున్న ఓ పెద్ద షోరూమ్‌కు వెళ్ళి రెండు డబుల్‌కాట్ కుర్లాన్ పరుపులూ, అరడజను డన్‌లప్ దిండ్లూ తెచ్చుకున్నారు. తెచ్చుకున్నవారు వెంటనే ఇంట్లో పెట్టేసుకుంటే సరిపోయేది. ట్రక్కులోనుండి వాటిని దించకుండా ఓ అరగంటపాటు ఎగ్జిబిషన్ పెట్టారు. పైగా "ఏమోయ్ భానూ... ఓసారిటురా...వచ్చి కలరూ, అదీ ఎట్లా ఉన్నాయో చెప్పమ్మా!" అనడమే కాకుండా "ఇది ఒరిజినల్ కేరళ సరుకు" అంటూ ఇంకా ఏదేదో ఎక్స్‌ట్రా మాట్లాడుతుంటే – నా కడుపు భగభగ మండిపోయింది. ఇంట్లోకి దూరి పాత నవారుమంచం మీద పడి చాలాసేపు బాధపడ్డాను.

తర్వాతేముంది, మా ఆయన ఆఫీసు నుండి రాగానే 'శివంగి'లా విరుచుకుపడ్డాను. పాపం...! ఆయన బిత్తరపోయిన మాట నిజం!

ఏంటీ... ఏంటీ రభస... ఎందుకంతచేటు తుళ్ళిపడుతున్నావు...? నిన్నెవరైనా ఏమైనా అన్నారా? అని ఆయన నన్ను సముదాయించబోయారు. నేను దాపరికం లేకుండా కుర్లాన్ పరుపుల విషయం చెప్పేశాను. మా ఆయన చిన్న గుమస్తా బొటాబొటి జీతం... ఇద్దరు పిల్లలు కూడా... చిన్నవాళ్లే! దీంతో ఆయనగారు తలపట్టుకున్నారు. నేను తలకు పట్టీబిగించి మూడంకేసి పడుకున్నాను.

"చూడు భానూ..." అంటూ ఆయనేదో చెప్పబోయారు.

"నాకేం చెప్పొద్దు..." అన్నాను.

అంతే మర్నాడు మాయింటి ముందు అచ్చం అలాంటి కుర్లాన్ పరుపూ, దిండ్లూ దిగాయి. నేను గబగబా వెళ్ళి గర్వంగా వాటిని తీసుకొచ్చి లోపల మంచంమీద వాటిని సర్దాను. దొడ్లో మల్లెపూలు తెచ్చి తలనిండా తురుముకున్నాను. మా పిల్లలు కేరింతలు కొడుతూ... పరుపుమీద కొంచెంసేపు డాన్సుచేసి బాగా అలసిపోయారు. నలుగురమూ హాయిగా మెత్తమీద పడుకున్నాం.

ఆయన నెమ్మదిగా మొదలెట్టి "మా ఫ్రెండు దగ్గర వెయ్యిరూపాయలు అప్పు తీసుకున్నాను... మూడునెలల్లో తీర్చాలి. మరో ఫ్రెండు... షోరూమ్‌లో హామీ ఇచ్చి నోటు రాయించి పరుపూ, దిండ్లూ ఇప్పించాడు. ఆకలేసినపుడు గంజి తాగినా కడుపు నిండుతుంది. బిర్యానీయే కావాలని పట్టుబడితే... కడుపెండుతుంది. రేపటినుండి నేనాఫీసుకు నడిచే పోవాలనుకుంటున్నాను. అలాగయితే బస్‌పాస్ డబ్బులు మిగులుతాయి. ఆవిధంగానైనా నెమ్మదిగా అప్పులు తీర్చగల్గుతాను' అన్నారు. ఆ మాటలకు నా వళ్ళు మండిపోయింది. అయితేనేం... సరళ, హిడింబిలతోబాటు నాకూ బెడ్ ఉంది. అంతేచాలనుకుని, సుతారంగా మావారిమీద చేయి వేసి నిద్దర్లోకి జారుకున్నాను.

నిద్రలో కమ్మని కలలు... ఇంకా ఫ్రిజ్జు... ఎయిర్ కూలర్... మైక్రోఓవెను... స్కూటరు... అన్నీ తెప్పించుకుంటున్నట్లు కల... కల... కల... ఎందుకో మధ్యరాత్రి మెలకువ వచ్చి లేచాను. పక్కన చూస్తే మావారులేరు. పిల్లలు గుర్రుపెట్టి నిద్రపోతున్నారు. ఒక్క క్షణం భయమేసింది. అరె... ఈయనేరీ... అని చుట్టూ చూశాను. అంతా చీకటి... ఏమీకనపడటం లేదు... లేచి లైటేశాను... ఆయన నేలమీద చిన్న తువ్వాలు పరుచుకుని, తలకింద చేయిపెట్టుకుని నిర్వికారంగా నిద్రపోతున్నారు.

మర్నాడు ఉదయం లేచీలేవడంతోనే... "రాత్రి అదేం పని" అని తీక్షణంగానే అడిగాను.

దానికి ఆయన "చెప్పాను కదా... నా నిద్ర ఇతరులకు ఇబ్బంది కాకూడదు. నా ఆత్మగౌరవం ఇతరులముందు తల వంచకూడదు. ఈ విలాస ప్రపంచంలో ఒకరితో నాకు పోటీ అనవసరం. నాకు నా ప్రాథమిక అవసరాలు తీరితే చాలు. అంతే... అటుచూడు... గుడిసెలో చిరిగిన చాపమీద వాళ్లు నీకంటే హాయిగా... తృప్తిగా... కంటినిండా నిద్ర పోతున్నారు. వాళ్ళని చూసి నేర్చుకో..." అన్నారు.

దానికి నోరెళ్లబెట్టడం నావంతయింది.

✻

ఇలా వుందామా...



ప్రజ్ఞ

వి. నాగరత్న

సౌమ్య బాగా కష్టపడుతుంది. అన్ని సబ్జక్టుల్లో మంచి మార్కులు తెచ్చుకుంటూ టీచర్లందరి మన్ననలూ పొందింది. సంవత్సరాంతంలో 'మెరిట్ స్టూడెంట్'గా కితాబు అందుకుంది.

❍❍❍

శేఖర్ ఒక పత్రికాఫీసులో ప్యూనుగా చేరాడు. ఉద్యోగం చేస్తూనే ప్రైవేటుగా పరీక్షలు రాసి డిగ్రీ పాసయ్యాడు. దాంతోబాటే సహజంగా వున్న ఇష్టంకొద్దీ స్టాఫ్ ఫొటోగ్రాఫర్ సుందర్రావు దగ్గర చనువు సంపాదించి ఫొటోగ్రఫీలోని మెళకువలన్నీ నేర్చుకున్నాడు. ఆఫీసులో చేయాల్సిన పనులు వేగంగా చేస్తూ ఎంతోకొంత సమయాన్ని మిగుల్చుకుని ఫొటోగ్రాఫర్‌తో కలిసి ఫీల్డుకెళ్ళేవాడు. అతనికవసరమైన పనులన్నీ శ్రద్ధగా చేసిపెట్టడంద్వారా అభిమానం సంపాదించి లోతైన విషయాలు కూడా నేర్చుకుని బాగా నైపుణ్యం సంపాదించాడు. అదే ఆఫీసులో మరో ఫొటోగ్రాఫరు అవసరమని ప్రకటన రాగానే ఒక అర్జీ పెట్టుకున్నాడు. ప్రొఫెషనల్ కోర్సంటూ చేయకపోయినా, చక్కగా తీయగలనని విన్నవించుకున్నాడు. 'మంచి ప్రజ్ఞ సంపాదించాడు, బాగా తీస్తున్నాడు' అని సుందర్రావు సర్టిఫై చేయడంతో శేఖర్‌ను ఫొటోగ్రాఫర్‌గా ప్రమోట్ చేశారు. ఇప్పుడు శేఖర్‌కి జీతంతోబాటు హోదా కూడా పెరిగింది. కప్పులు మోసిన చేత్తోనే హుందాగా కెమేరా భుజానేసుకుని తిరుగుతున్నాడు.

❍❍❍

కనకవల్లి డిగ్రీవరకూ చదువుకుంది. భర్తకు యాడ్ ఏజెన్సీ వుండటంతో చాలాకాలం ఆవిడకి ఉద్యోగం చేయాల్సిన అవసరం లేకపోయింది. ఉన్నట్లుండి భర్త మాసివ్ హార్ట్ ఎటాక్‌తో చనిపోవడంతో కుటుంబభారం ఆమెమీద పడింది. ఆ పనులన్నీ తానే చూసుకుంటూ నెమ్మదిగా అందులో ప్రావీణ్యం సంపాదించింది. బంధుమిత్రులంతా కనకవల్లిని 'ప్రజ్ఞావంతురా'లని పొగుడుతుంటారు.



సుదర్శన్ తండ్రి బాగా దుబారా మనిషి. కొడుక్కి ఆస్తిపాస్తులేం ఇవ్వకపోగా అప్పులు మిగిల్చివెళ్ళాడు. బాగా తెలివైనవాడు కనుక స్కాలర్‌షిప్‌మీద చదువుకున్నాడు. ఆటుపోట్లన్నిటినీ ఎదుర్కొన్నాడు. అప్పులన్నీ తీర్చడమేగాక చక్కగా నిలదొక్కుకున్నాడు సుదర్శన్.

❍❍❍

పైన పేర్కొన్నవాళ్ళందరూ తెలివైనవాళ్ళనే అనిపించుకున్నారు. అంటే తమకు నచ్చిందేంటో తెలుసుకోగల్గారు, అందులో ప్రావీణ్యం సంపాదించారు. అలా విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇలాంటివి దృష్టిలో వుంచుకునే ప్రజ్ఞంటే చదువనుకుంటారు చాలామంది. కానీ అదస్సలు నిజంకాదు. జిడ్డు కృష్ణమూర్తిగారి థియరీ ప్రకారం 'ఉన్నదాన్ని ఉన్నట్లుగా అర్థంచేసుకోవడమే ప్రజ్ఞ, అందుకు తగ్గట్లు తర్ఫీదిచ్చేదే విద్య. అంతేతప్ప విషయాన్ని అర్థంచేసుకోకుండా బట్టీ పట్టి చదివేది అసలు చదువే కాద'ంటారాయన. జె.కె. చదువుమీద వెలిబుచ్చిన అభిప్రాయాలు చదువుతోంటే నాకు బాగా తెలిసిన డాక్టర్ సంజీవ్‌కుమార్‌గారు గుర్తొచ్చారు. ఆయనగురించి ఒక్కముక్కలో చెప్పాలంటే గొప్ప మాటకారి, మహా మేధావి. ఎప్పుడో మాటలమధ్య ఒకసారి "తెలివంటే ఏంటో కాదు, కేవలం వాస్తవాన్ని అంగీకరించడం. ఇప్పుడు మబ్బుపట్టి క్లౌడీగా వుంది. 'ఛఛ, ఈ వాతావరణం బాగాలేదు, ఎండొస్తే హాయిగా వుంటుంది' అని అసంతృప్తి చెందడాన్ని మించిన తెలివితక్కువతనం ఇంకోటుండదు. ఓ ఛానల్ బాగోకపోతే మార్చగలం, ఓ వంటకం నచ్చకపోతే దాన్నొదిలేసి ఇంకోటేదో తెప్పించుకోగలం. కానీ వెదర్ని మార్చగలమా? అలాగే కొన్ని మనస్తత్త్వాలను, పరిస్థితులను మార్చలేం... వాటిని అర్థంచేసుకుని, అంగీకరించి, అలవాటుపడ్డం నేర్చుకోవాలి. అప్పుడే సుఖమూ,సంతోషమూ. అదే తెలివంటే" అని మూడుముక్కల్లో తేల్చిపారేశారు.

ఆ మాటలు నన్నెంతగానో ఆలోచించజేశాయి. ఎంత సింపుల్ ఉదాహరణ చెప్పారు కదాని ముచ్చటేసింది. నిజమే కొన్నిట్ని మార్చలేం. మనం అర్జంటు పనిమీద ఎక్కడికో వెళ్ళాల్సివుంటుంది. సరిగ్గా అప్పుడే జోరున వర్షం కురుస్తుండొచ్చు. అంతమాత్రాన వెళ్ళకుండా ఆగిపోలేం. అలాని దారిపొడుగూతా వర్షాన్ని తిట్టుకుని ప్రయోజనం లేకపోగా పక్కనున్నవాళ్ళకి మన విసుగు మరింత అసహనాన్ని కలిగించొచ్చు. కనుక వర్షంవల్ల ఇబ్బంది కలక్కుండా తరుణోపాయం ఆలోచించాలేగానీ తిట్టుకునీ, సణుక్కునీ ప్రయోజనం వుండదు. అలాగే ఇంట్లోనో, ఆఫీసులోనో తోటివాళ్ళ స్వభావం మన తత్త్వానికి పొసగకపోవచ్చు. అలాని వాళ్ళతో తెగతెంపులు చేసుకునే వీలుండకపోవచ్చు. అలాంటప్పుడు అనుక్షణం వాళ్ళతో ఘర్షణ పడేకంటే రాజీపడటంవల్ల కొంతైనా అశాంతి తప్పుతుంది.

అయితే ఇదంత తేలికైన విషయమేం కాదు. డాక్టర్‌గారన్నట్లు సర్దుకుపోవడంలో, సరిపెట్టుకోవడంలో సుఖసంతోషాలుండేమాట నిజమైనా ఆచరణలో ఒకపట్టాన సాధ్యంకాదు. ఎదుటివాళ్ళు మన మాట వినకపోతేనే అంత నిర్లక్ష్యమేమిటని తెగ కోపమొస్తుంది. వినకపోవడానికి గట్టి కారణం వుండివుంటుందేమోనని అరక్షణం ఆలోచించేందుక్కూడా సిద్ధంగా వుండం. అలాంటిది సవాలక్ష సమస్యలను అర్థంచేసుకుని అలవాటు పడడమంటే ఆషామాషీ వ్యవహారమేమీ కాదు. అలాని యదార్థాన్ని ఒప్పుకోకుండా అతలాకుతలమైపోయినంతలో మన మెదడు వాచిపోవడమే తప్ప ఒరిగేదేమీ వుండదు.

మరి ప్రజ్ఞను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందా, లేదా... ఉందంటే అదుగ్గానూ ఏం చేయాలో మనకి మనమే తేల్చుకోవాలి. ✻

సీరియల్

గొల్లపూడి నారాయణరావు

(పొలంలో నాట్లేసి మూలపడ్డ భర్త బాధ చూడలేక "ఈ బాధలన్నీ పడేకంటే పొలాన్ని కౌలుకిచ్చేయొచ్చు కదా అంటుంది శాంతమ్మ. అప్పుడా పొలాన్ని కౌలుదార్లు సొంతంచేసుకునే ప్రమాదముందని చెప్తాడు పటేలు)

(22 వ భాగం)



శాంతమ్మ గుర్రుపెట్టి నిద్రపోతోంది. పశువుల కొట్టంనుండి చప్పుడు వినిపించడంతో నెమ్మదిగా లేచికూర్చున్నాడు పటేలు.

"గజ్జెలూ, గజ్జెలూ" అని పిలిచాడు.

అతడు పలుకలేదు.

తిరిగి పిలిచాడు. అతడు పలుకనేలేదు. "ఛీ ఛీ" అని చీదరించుకుంటూ లేచాడు. కుంటుతూనే పక్కగదిలోకి వెళ్లి కిటికి రెక్కలు తెరచి చూశాడు. వానాలేదు, మబ్బూలేదు. అంతా మటుమాయమైంది. పండువెన్నెల కాస్తోంది. కొట్టంవైపుకు తలతిప్పి చూశాడు. బీట్లోకి మేతకు పోయిన ఎడ్లు అప్పుడే వచ్చినయి. కామాలు, ఈగలు దులుపుకుంటూ అటూఇటూ ఉరుకులు పెడ్తున్నాయి.

ఊరివెలుపలనుండి పెద్ద కోలాహలం వినిపించింది. వెంటనే ఉలిక్కిపడ్డాడు. బయటికి చూస్తూ ఆలోచనలో పడ్డాడు. తిరిగి కాసేపటికి ఊరిబయటినుండి కొత్తతాళ్లు కొట్టినట్లు గొడ్డలిపెట్టు మోతలు వివరీతంగా వినవస్తున్నాయి. ఆ చప్పుళ్లకు కారణమేమయినదీ తెలియక తికమకపడ్డాడు. గుండెలు బిక్కుబిక్కుమని కొట్టుకుంటున్నాయి. కిటికీ తలుపులు మూసి నెమ్మదిగా మంచం చేరుకుని నిండా దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.

పడుకున్నాడే కాని నిద్ర ఏమాత్రమూ కంటిమీదకు రాలేదు. ఊరి వెలుపల నుండి కేకలు, పెడబొబ్బలు, గొడ్డలి మోతలు ఇంకా అధికంగా వినిపిస్తున్నాయి. మంచంమీద ఆ పక్కకు, ఈ పక్కకు పొర్లికింతలు పెట్టాడు. రాత్రి నాలుగో ఝాము గడిచిపోతోంది. కోడికూతవేళ ఆసన్నమైంది. కలతగా నిద్రపట్టింది. ఆ నిద్రలో పీడకలలు తిరిగిపోతున్నాయి.

తెల్లగా తెలవారింది. అతడింకా కలవరింతలు సాగిస్తూనే ఉన్నాడు. అప్పుడే పాచిపని పూర్తిచేసుకుని లోపలికొస్తోన్న శాంతమ్మ అతడి కలవరపాటు, అరుపులు విని మంచం వద్దకొచ్చింది.

చేతితో తట్టి లేపుతూ "ఏమిటయ్యా కలవరింతలూ? తెల్లగా తెల్లవారింది లే" అందామె.

అతడు బలవంతంగా కళ్లుతెరచి చూశాడు. ఎదురుగా భార్య, చుట్టూరా గోడలు కనిపించాయ్. ఎంతో సేపటి నుండి తనను భయపెట్టిన దృశ్యం కళ్లకు కనిపించకపోయేసరికి చచ్చి బతికినంతగా సంతోషించాడు. భారంగా ఊపిరిపీలుస్తూ లేచి కూర్చున్నాడు.

"దీని తల్లి ముండమోయ్యా.. ఏమి పీడకల వచ్చిందిలేవే" అన్నాడతను భార్యవైపు చూస్తూ.

"మనకిప్పుడు పీడకలలేం కరువు? మన బతుకు తాడును చూసి పాముని భయపడేట్టుంది" అందామె.

ఆమె మాటలు అతడికేమీ అర్థంగాలేదు. "పాలేళ్లు వచ్చారా?" అనడిగాడు.

"ఆహో, వచ్చారు. ఇంకా రాకుండా ఉంటారా, పొద్దుపొడిచి వస్తూంటేనూ, లేచి అటుగా వెళ్ళి వాళ్లను కాస్త చీవాట్లుపెట్టు, నేను చెప్పినా వినిపించుకోకుండా అరకలకు పోవాలని కోటేర్లు వేస్తున్నారు" అందామె.

అతడు నెమ్మదిగా మంచం దిగి కుంటుతూ బయటికొచ్చి "ఒరేయ్ సామేలూ!" అని పిలిచాడు.

కోటేరు వేస్తున్న సామేలు లేచినిలబడి "ఏమిటండీ?" అన్నాడు.

"ఇవ్వాళ నాగళ్లు అక్కరలేదురా. ఇప్పటికే వేతకు వచ్చిన పొలం బోలెడుంది. ఇవాళ మీరూ, మేమూ అందరమూ నాటుకే వంగాలి" అన్నాడు పటేలు. అయినా సామేలు కోటేరు పన్నకం పన్నుతూనే ఉన్నాడు.

"చెప్పేది నీకు కాదట్రా?" అని గద్దించాడు పటేలు తిరిగి.

"నాటు మా చేతకాదండీ" అన్నాడు సామేలు వత్తుతూ.

పటేలు సామేలువైపుకు ఉరిమిచూసి "మేం మాత్రం చేతనయి నాటు వేస్తున్నామురా?!" అన్నాడు పటేలు.

"అదంతా మాకు తెలియదండీ. నాటువేయడం తప్ప మిగతా పనులన్నీ చేస్తాం" అన్నాడు సామేలు.

పటేలు తెల్లమొగం వేశాడు.

శాంతమ్మ కలిగించుకుంది. "అన్ని పనులూ చేస్తారని గాదూ మిమ్మల్ని పెట్టుకుందీ" అంది.

"మా కూలివాడ నుండి మాకు ఒత్తిడి వస్తుందండీ. నిజం చెప్పాలంటే వాళ్లు మమ్మల్ని జీతాలు చాలించుకుని రమ్మంటున్నారండీ" అన్నాడు సామేలు.

"మీ కూలివాడకు, మీకు మేమేం చెడు చేశాంరా? మామీద ఇట్లా కత్తులు గట్టి నిలబడ్డారు? మమ్మల్ని ఈ ఊళ్లో ఉండనివ్వరా? బతకనివ్వరా? అదీ తేల్చిచెబితే ఈ ఊరినుండి లేచయినాపోతాం" అంటూ శాంతమ్మ సాధింపులు ప్రారంభించింది.

పటేలు ఆమెను మందలించి "నీకెందుకు? నువ్వు

ఇంట్లోకెళ్లు" అన్నాడు.

అతడు బయలుభూమికి వెళ్లివద్దామని బయలుదేరుతున్నాడు.

అంతలోనే మోతాదు కరీం అక్కడికొచ్చి "పటేలుసాబ్! మీకి పట్వారి సాబ్ జరూర్ పిలస్కారమ్మన్నారు" అన్నాడు.

"బయలు భూమికి వెళ్లివస్తానని చెప్పరా" అన్నాడు పటేలు.

"లేదు సాబ్, ఇప్పుడే తీస్కారమ్మని చెప్పిన్రు" "అయితే వస్తున్నా పద" అన్నాడు పటేల్. పైకండువా వేసుకుని కుంటుతూ పట్వారీ ఇంటికెళ్లాడు. పట్వారీ ఇంటిముందు పరుపురాయిపై కూర్చున్నాడు.

"పొద్దున్నే కబురంపారేమండీ? బయలుభూమికి పోకుండానే ఇటొచ్చాను" అన్నాడు పటేలు.

"రాత్రి జరిగిన విషయం నీకేమీ తెలియదూ?" అడిగాడు పట్వారీ.

"రాత్రి ఏం జరిగిందీ? నాకేమీ తెలియదే"

"మన ఊరి మొగలో తాళ్లతోపంతా రాత్రి నరికిపారేశారు"

పటేలు ఉలిక్కిపడ్డాడు. పట్వారితో మాట్లాడి అతిత్వరగా బయలు భూమికి వెళ్లాలనుకున్న వాడల్లా అదంతా పూర్తిగా మరచిపోయాడు. పట్వారీ పక్కనే బండపై చతికిలబడి కూర్చున్నాడు. రాత్రి తనకు వినిపించిన కేకలు, బొబ్బలు, గొడ్డలి మోతలు గుర్తుకొచ్చాయి" రొమ్ము గుద్దుకున్నాడు.

"ఎంతమాట? అబ్కారీ సర్కారీకి వ్యతిరేకం జరిగిపోయింది" అన్నాడు.

"దీనికే ఇంతగా ఇది అయిపోతున్నావు. రాత్రే కరోడ్గిరీ నాకాను కూడా పగులగొట్టి దస్త్రాలన్నీ గుంజుకపోయారట"

"ఈ పనంతా ఎవరివల్ల జరిగినట్టు?"

"ఇంకా ఎవరున్నారు? ఇదంతా వాళ్ల మహిమ" అన్నాడు పట్వారి నవ్వుతూ.

"మీరు నవ్వుతున్నారు. కాని నాకు నవ్వు రావడంలేదు. నాకా పగులకొట్టి దస్త్రాలు గుంజుకపోయారంటే సామాన్య విషయం కాదు"

"అందుకే నిన్ను పిలిపించానోయ్. రోజులు చూస్తే మహా గడ్డుగా ఉన్నాయి"

"అయితే ఇప్పుడేం చేద్దామంటారు?"

"ఉద్యోగాలకు రాజీనామా ఇద్దామని ఉంది. నీ ఉద్దేశం ఏమిటో చెప్పు"

"రాజీనామా ఇవ్వడమా?" అన్నాడు పటేలు. పట్వారీ వైపుకు ఆశ్చర్యంగా చూశాడు. "చేతిలోనున్న ఈ ఒక్క ఆయుధాన్ని కూడా వదులుకుంటే తర్వాత మనం చేసేదేమిటి?" అన్నాడు తిరిగి.

"వదులుకోక చేసేదేమిటోయ్? సంగంవాళ్లు మనమీద పడి నానా రభస చేసి దస్త్రాలు ఊడ గుంజుకుని పోకముందే మనం రాజీనామాలు ఇవ్వడం మంచిది"

"సర్కారు ఊరుకుంటుందీ?!"

"ఇంకా ఎక్కడి సర్కారోయ్? పడమర కోస్తాలో అప్పుడే అయిదొందల గ్రామాలు స్వరాజ్యం ప్రకటించుకున్నాయట! ఇంకా మనం చూస్తూ కూర్చోవడం మరీ ప్రమాదం. దాసుడి తప్పులు దండంతో సరి అన్నట్లు ముందుగా ఉద్యోగాలకు రాజీనామాలిచ్చామంటే ప్రజలందరిలోనూ పట్టింపు లేకుండా కలిసిపోతాం"

పటేలు హృదయం లోలోపల దడదడమని కొట్టుకుంటున్నప్పటికీ పైకి మాత్రం చిరునవ్వు నవ్వాడు.

"ఎందుకండీ మీకంత విరికితనం? ఇప్పుడంతగా ముంచుకుపోయేదేముందని రాజీనామా ఇవ్వాలి?" అన్నాడు.

"నేను చెప్పవలసిందేదో చెప్పాను. తర్వాత నీ ఇష్టం"

"చేతులారా మాత్రం నేను పటేలుగిరీకి రాజీనామా ఇవ్వను" అన్నాడు పటేలు.

"ఆ.. నీ ఇష్టం. కాని నేనివాళే కరణీకానికి రాజీనామా ఇచ్చేస్తాను. యూనియన్‌లో ఉన్న మా బంధువుల ఇంటికి ఇవ్వాళోరేపో బండి కట్టించుకుని వెళ్లిపోతాను" అన్నాడు.

తర్వాత పటేలు అనేకరీతుల చెప్పి చూశాడు. ఆయన మాటలను పట్వారీ వినిపించుకోలేదు. చివరికి పటేలు చీదరించుకుంటూ ఇంటికి తిరిగొచ్చేశాడు. బయటికొచ్చి కూర్చున్నాడు.

***

అప్పుడే కోదండరాంరెడ్డి పొలంనుండి ఇంటికొచ్చాడు. ప్రతాప్ కూడా అప్పుడే భోంచేసి బయటికొచ్చి కూర్చున్నాడు.

"ప్రతాప్ మన పడమర పంపులకు నీళ్లందడంలేదు. ఇప్పుడే కాలవ మలిపొచ్చాను. నేను భోంచేసి వచ్చేదాకా కాలవ ఎవరినీ మలుపుకోనీకుండా చూస్తుండాలి పద" అన్నాడు కోదండరాంరెడ్డి.

"మన అరకలు పడమర పంపుల్లోనే దున్నుతున్నాయా?" అడిగాడు ప్రతాప్.

"అవును మన అరకలు అక్కడే దున్నుతున్నాయి. తూర్పు పంపుల్లోకి ఇప్పుడు కూలీలొచ్చి నాటుకు వంగుతున్నారు. ఏమైనా ఒక మొక్క తక్కువేస్తారేమో కాస్త వాళ్లదగ్గర నిలబడి చెప్తూండు"

"సరే మావయ్యా" అని ఉన్నపళాన లేచి పొలానికి బయల్దేరాడు ప్రతాప్.

అక్కడే దర్వాజాకు ఆనుకుని నిలబడ్డ అఖిలాండం భర్తవైపుకు చూస్తూ "పై కండువా వేసుకుపోరే?" అనడిగింది.

అతడు వెనక్కు తిరిగి "అలవాటులేదు" అన్నాడు.

"ఎండగా ఉంది గొడుగయినా తీసుకుపోండి" అందామె.

"అదీ అలవాటు లేదు" అన్నాడతను.

"మరి మీకున్న అలవాటేమిటీ?" అందామె నవ్వుతూ.

కూతురి మాటలకు తండ్రి నవ్వుకున్నాడు. అదిచూసి ఆమె సిగ్గుతో తలొంచుకుంది. ప్రతాప్ కూడా నవ్వుతూ బజారుకొచ్చేశాడు. అతడు పంచాయితీ చెట్టువద్దకు వచ్చేసరికి షాయిరీ జవాను ఎదురుగా తారసిల్లాడు.

"సలాం ఆలేకో మారాజ్ జీ" అన్నాడతడు. ప్రతాప్ రెడ్డి తిరిగి సలాం చేశాడు. కాని షాయిరీ జవాను హఠాత్తుగా పలుకరించడంతో ఆశ్చర్యపోయాడు. తన పెళ్లి కాకముందు ఎండల్లో వంకాయల కావిడి వేసుకొచ్చాడు. ఆ రోజున తనకూ జవానుకూ ఘర్షణ జరిగింది. అది మొదలుకొని అతడింతవరకు తనతో మాట్లాడలేదు. రెండు మూడుసార్లు ఎదురుపడ్డప్పటికీ ముఖం మాడ్చుకుని పక్కకు తప్పుకుని పోయేవాడు. ఇప్పుడతను పనికట్టుకొని పలుకరించడం వెనుకున్న కారణమేమిటా అని ఆలోచనలో పడిపోయాడు.

ఇంతలో అతడు తిరిగి "మారాజ్, ఆయాల్దినం అంతా పటేల్‌సాబ్ చేసింది, మాకీ, హేం తెల్వదు మాఫీ లీజియే" అన్నాడు.

ప్రతాప్ నవ్వి "సరే ఆరోజున ఏదో జరిగిపోయిందిలెండి. దానిగురించి ఇప్పుడెందుకు?" అన్నాడు.

"నైనై మారాజ్.. మాదీ గరీబ్ ముండాకొడ్కులం, పొట్ట చేతబట్కుని వచ్చినాం"

ప్రతాప్ తిరిగి నవ్వి "ఇంతకూ మీరనేది ఏమిటి? వివరంగా చెప్పండి" అన్నాడు.

"ఆయాల్టి మాట గుర్తుపెట్కుని మామీద గుస్సా పడకండి మారాజ్"

"మీమీద గుస్సా ఎందుకూ?"

"అదే మారాజ్ జీ మనం అందరం భాయిభాయి ఉందాం"

"అలాగే ఉందాం. కాదని ఇప్పుడెవరంటున్నారు?"

"అదే అదే మారాజ్ జీ. సలాం సలాం" అన్నాడు.

ప్రతాప్ నవ్వుతూ ముందుకు కదిలాడు. అతడా వీధి మూల తిరుగుతున్నాడు. పట్వారీ మొత్తల్లో నిలబడి ఉన్నాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

అమృత

బకరాగాళ్లను ఏడిపించటానికే...

"జీబ్రాలైన్స్ మీదుగా రోడ్ క్రాస్ చేయటమంటే నాకు మహాచిరాకు. హెవీ ట్రాఫిక్‌లో స్పీడుగా దూసుకువచ్చే వాహనాల మధ్యనుండి వెళుతుంటే ఎంత థ్రిల్‌గా ఉంటుందో... మధ్య మధ్యలో ముఖం మీదకు ఎగిరిపడే తలవెంట్రుకల్ని మునివేళ్ళతో సుకుమారంగా వెనక్కు నెట్టుకుంటూ, అటూఇటూ చూస్తూ రోడ్డు క్రాస్ చేయడమంటే నాకు ఎంతో సరదా..." అంటోంది అఖిల. అంతటితో ఆగిపోయిందా అంటే లేదు!. "రూల్స్ ప్రకారం నన్ను రోడ్డుకు ఎడమవైపు నడవాలంటుంది మా మమ్మీ. నేను మాత్రం అలా నడవనుగాక నడవను. ఎందుకు నడవాలి? ఈ మధ్య సిటీలో యాక్సిడెంట్లు ఎదురెదురుగా వస్తున్న వాహనాల మధ్య జరగట్లేదు. నడుచుకుంటూ పోతున్న వ్యక్తులను వెనకనుండి ఢీకొని పోవటం, ఆగిఉన్న వాహనాలను గుద్దటం వంటి ప్రమాదాలే ఎక్కువగా జరుగుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, వెనగ్గా వస్తున్న వాహనాలు అదుపు తప్పుతున్నాయి. అందుకే ఎడమవైపు నడవాలంటే నాకు చచ్చేంత భయం. కుడివైపున నడుచుకుంటూపోతుంటే ఎదురుగా వచ్చే వాహనాలు ఎంత స్పీడులో వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో తెలుస్తుంది. ఒకవేళ వాహనం అదుపుతప్పినా మనం తప్పించుకుని ప్రాణాలు కాపాడుకోవచ్చు...." అని సమర్థించుకుంది! ఆ అమ్మాయే కాదు ఇప్పటి యువత చాలామంది డిఫరెంట్‌గా ఆలోచించటమే తమ స్పెషాలిటి అంటున్నారు! ఇటువంటి వాళ్ళ సంఖ్య ఇప్పుడు గణనీయంగా పెరుగుతోంది. అందరిలా ఉంటే మనల్ని ఎవ్వరూ పట్టించుకోరు. అందుకే ఏదో ఒక ప్రత్యేకతను మనం కలిగుండాలి. స్కూల్లోన్నో, కాలేజీలోనో ఫస్టు రాలేంకదా. అందుకే ఈ తంటాలన్నీ. అప్పుడే తమకంటూ ఓ గుర్తింపు వస్తుంది... అంటున్నారు. యువత ఆలోచనలేకాదు, ఉపయోగించే వస్తువుల్లోనూ ప్రత్యేకతను కోరుకొంటున్నారు.

ఎక్కడివరకో ఎందుకు కాళ్లకువేసుకునే చెప్పుల విషయాన్నే చూద్దాం... గతంలో గ్లైడర్స్ వేసుకునేవాళ్ళు. ఇప్పుడు వాటిని కాలేజీ స్టూడెంట్స్ అస్సలు వేసుకోవట్లేదు. ఎందుకంటే వాటిని ఇప్పుడు చీరలు కట్టేవాళ్ళు ఎక్కువగా వేసుకుంటున్నారట. ఒక్కమాటలో చెప్పాలంటే అవి వేసుకుంటున్నవాళ్లను ఇప్పుడు 'ఆంటీ' అని పిలుస్తున్నారట! అందుకే వాటికిప్పుడు అమ్మాయిలు గుడ్‌బై చెప్పేశారు. సాదాసీదాగా ఉన్న చెప్పులను ఉపయోగించటం ఇప్పటి ఫ్యాషన్! కారణమేమంటే, "గ్లైడర్స్ ఆంటీల పరమైనాయి. ఇక హై హీల్స్ అనేవి అందరూ కామన్‌గా వేసుకునేవే. పైగా ఈ హైదరాబాద్ సిటీలో ఎప్పుడు ఏ రోడ్డులో గొయ్యితీస్తారో తెలీదు. పనిపూర్తయ్యాక ఆ గోతిని సరిగా పూడ్చకుండానే వెళ్ళిపోతారు. రోడ్డంతా ఇష్టమెచ్చినట్టుగా తవ్వడంతో ఆ రోడ్డు మీద హై హీల్స్ వేసుకుని నడవటం చాలా కష్టం. పైగా వాహనాలను కూడా ఇష్టమెచ్చినట్టు పరుగులు తీయిస్తున్నారు. ఏ మాత్రం పరధ్యానంగా వెళ్లినా గోతిలోపడి హాస్పిటల్లో జాయిన్ అవ్వటం ఖాయం. అందుకే అమ్మాయిలు ఫ్యాషన్లు పోతున్నారనే అవకాశం ఇవ్వకుండా సాదా చెప్పులు వేసుకుంటున్నారు..." అంటూ నమ్రతగా చెబుతోంది సుష్మ అనే కాలేజ్ అమ్మాయి.

యువతలో ఇటువంటి ఆలోచనాధోరణి ఇప్పుడు పుట్టింది కాదు. ఎప్పటినుండో ఉంది. అయితే ఆ విధంగా ఆలోచించేవాళ్ళ సంఖ్య పెరగటంతో ఇప్పుడు చర్చ జరుగుతోంది. మీరు గమనించారో లేదో... గత ఏడాది సమ్మర్‌లో బ్లాక్‌డ్రస్ వేసుకోవటం హైదరాబాద్‌లో ఫ్యాషన్ అయ్యింది. వాస్తవంగా సమ్మర్‌లో నల్లటి బట్టలు వేసుకుంటే ఎండ మరింత చికాకు పెడుతుంది. అయినా అమ్మాయిలూ అబ్బాయిలూ ఆ కలర్ డ్రస్ వేసుకుని తిరిగి ఎంజాయ్ చేశారు!

యువత అభిరుచిని గ్రహించిన రెడీమేడ్ గార్మెంట్ డిజైనర్స్ ఈ ఏడాది మరో ప్రయోగం చేశారు. వాస్తవంగా ప్యాంట్లకు హిప్స్‌పైన జేబులు వచ్చేలా కుడతారు. అయితే ఆ వెనక జేబుల్లో ఏమైనా పెట్టుకుంటే ఎత్తుగా కనిపిస్తాయి. ఇక అమ్మాయిలకయితే ఎబ్బెట్టుగా ఉంటున్నాయి. అందుకే ఆ జేబులు జానెడు కిందకు ఉండేలా డిజైన్ చేశారు. సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ఎదురుచూస్తున్న మన కుర్రాళ్ళు వాటిని ఎగబడి కొనుక్కోవటం మొదలుపెట్టారట! అమ్మాయిల కోసం డిజైన్ చేసిన ప్యాంట్లు ఉఫ్... మంటూ అబ్బాయిలు ఎగరేసుకుపోయారు. సిటీలో ఇప్పుడిదో ఫ్యాషన్! కొత్తగా కాలేజీలో చేరిన కుర్రాళ్ళంతా వాటినే అడిగిమరీ కొనుక్కొంటున్నారట!

ఇక టీ షర్టుల విషయానికి వస్తే ఫ్యాషన్ మరీ ముదిరింది. అమ్మాయిలూ, అబ్బాయిలూ ఇప్పుడు టైట్ టీ షర్టులపైనే మోజుపడుతున్నారు. బొడ్డుకిందకి చీరకట్టటం ఒకనాటి ఫ్యాషన్. పొట్టిగాఉన్న టైట్ టీ షర్టు వేసుకోవటం ఇప్పటి ఫ్యాషన్!. అంతేకాదు, ఏ మాత్రం చేయి పైకెత్తినా టీ షర్టు పైకిలేచి బొడ్డు కనిపించేలా వాటిని వేసుకుంటున్నారు. ఇవి వేసుకుని ఆర్టీసి బస్సుల్లో నిలబడి కాలేజీకి వెళ్ళటం ఇప్పటి ట్రెండ్. "చొంగలు కార్చుకుంటూ తిరిగే బకరాగాళ్లను ఏడిపించటానికే ఇదంతా..." అని చెపుతున్న అమ్మాయిలూ లేకపోలేదు.

ఈ విధంగా సిటీలోని కుర్రకారు తీరు నచ్చని ఓ లెక్చరర్ "డిఫరెంట్‌గా ఉండాలనుకుంటున్నారు కదా... కాళ్ళతో కాకుండా చేతులతో నడవటం, నోటితో కాకుండా మరో దాంతో తినటం ప్రాక్టీస్ చెయ్యొచ్చుకదా. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకీ ఎక్కొచ్చు..." అంటూ తన కోపాన్ని వెళ్ళగక్కారు.

ఈ వాదనను కుర్రకారు సీరియస్‌గా తీసుకోవట్లేదు. "మా సార్ ధోరణే అంత. మేం రికార్డులు సృష్టించి పేరుతెచ్చుకోవాలనే సదుద్దేశంతో కాదు ఆయన సలహా ఇచ్చేది. ఆయన చెప్పినట్టుగా చేస్తే, కోతి పనిలా ఉంటుందే తప్ప డిఫరెంట్‌గా ఉంటుందా? ఉయ్ థింక్ సమ్‌థింగ్ స్పెషల్..." అంటున్నారు.

✻



హాస్య నటుడు రాళ్ళపల్లి చెపుతున్న కబుర్లు...

చందు

కొజ్జావాడే కనబడతాడు... రాళ్ళపల్లిని గుర్తుపట్టరు

'బొంబాయి' చిత్రంలో కొజ్జావాడి వేషం వేశాను. ఆ క్యారెక్టర్‌కి అటు తమిళంలో గానీ, ఇటు హిందీలోగానీ గుర్తింపున్న ఆర్టిస్టయి ఉండకుండా పెర్ఫార్మెన్స్ చేయగలిగుండాలనేది మణిరత్నంగారి కాన్సెప్ట్. ఈ వేషానికి ఎవరిని ఎంపిక చేయాలా అనుకుని ఓసారి రామ్‌గోపాల్‌వర్మగారిని అడిగారట. ఆయన కోట శ్రీనివాసరావును, నన్ను సూచించారట. నేను సుహాసినిగారితో కొన్ని సినిమాల్లో నటించి ఉన్నా. బహుశా ఆమె కూడా నన్ను సిఫార్సు చేసి ఉండొచ్చని అనుకుంటున్నా. సరే నాతో కొజ్జావాడి గెటప్ వేయించారు. ఓ పక్క షూటింగ్ తీస్తూ మధ్యమధ్యలో వచ్చి నన్ను కిందినుంచి పైదాకా చూసి వెళ్తున్నారే కానీ నాపై ఒక్క షాట్ కూడా తీయలేదు. మరుసటిరోజు ఆయన నా గెటప్‌లో మార్పులు చేశారు. ఒరిజినల్ జుట్టుకే సవరం తగిలించారు. పంజాబీ డ్రస్ బదులు చీర కట్టించారు. మేకప్ లేకుండా ఒరిజినల్‌గా ఉండమన్నారు. వేషం చిన్నదైనా మేకప్ విషయంలో ఆయన తీసుకున్న శ్రద్ధ చూస్తే ఆశ్చర్యం వేసింది. నడకలో కూడా కొజ్జాతనం కనబడాలని పది పదిహేనుసార్లు అటూ ఇటూ నడమన్నారు. సాధారణంగా నేను మీసం తీయను. ఎంతో ప్రాధాన్యత ఉండే క్యారెక్టర్ తప్పిస్తే. కామెడీ కోసమని కొంతమంది డైరెక్టర్లు మీసకట్టు మార్చుమంటారు. కామెడీ అనేది సందర్భానుసారంగా, పెర్ఫార్మెన్స్ పరంగా పండాలి తప్ప కేవలం మీసంతో కామెడీ వస్తుందా అనుకునేవాణ్ణి. ఇది చిన్న పాత్రైనా బరువైన పాత్ర కాబట్టి మీసం తీసేశాను. సినిమాలో మత ఘర్షణలు జరిగినపుడు అరవిందస్వామి, మనీషా కొయిరాలా కవల పిల్లల్లో ఒకణ్ణి నేను చేరదీస్తాను. ఆ కుర్రాడు అమాయకంగా 'మతం అంటే ఏమిటి' అనడుగుతాడు. 'ఆడాళ్ళకూ, మగాళ్ళకే తెలియనపుడు ఎటూ కాని వాణ్ణి.. నాకేం తెలుసు?' అని మతం కంటే మానవత్వం గొప్పదనే అర్థం వచ్చేలా చెబుతాను. అద్భుతమైన డైలాగ్ అది. కొజ్జావాడి గెటప్‌లో నన్ను రాళ్ళపల్లి అని ఎవరూ గుర్తుపట్టరు, గొంతు గుర్తుపడితే తప్ప. అక్కడా క్యారెక్టరే కనబడుతుంది కానీ రాళ్ళపల్లి గుర్తుకురాడు. భాష కాని భాషలో మణిరత్నం వంటి గొప్ప దర్శకుడి వద్ద పనిచేయడం థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్.

తాళి కట్టించుకున్నాను

కాలేజీ రోజుల్లో ఓ అమ్మాయితో ప్రేమలో పడ్డాను. బిఎస్సీ పూర్తయిన తర్వాత రైల్వేలో క్లాస్ 4 ఉద్యోగిగా జాయినయ్యాను. అప్పుడైనా, ఇప్పుడైనా కులమతాలనేవి అప్రధానం. తల్లిదండ్రులు డబ్బుకే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. క్లాస్ 4 ఉద్యోగిగా చేయడం మా పెళ్ళికి ఆటంకంగా మారింది. శాఖాబేధం తప్ప కుల సమస్య లేకపోయినా అంతస్తు తేడా మా ఇద్దరి పాలిట శాపమైంది. దీంతో ఆ అమ్మాయికి పెళ్ళి సెటిల్‌చేసి ముహూర్తం కూడా నిర్ణయించేశారు. మాది నాలుగు సంవత్సరాల సుదీర్ఘ ప్రేమ కథ కావడంతో పెళ్ళి రోజు మేమిద్దరం ఎక్కడికైనా ఉడాయిస్తామన్న భయం ఆడపిల్ల తల్లిదండ్రుల్లో ఉంది. దీంతో చిలకలగూడ పోలీస్‌స్టేషన్లో నామీద ఫిర్యాదు చేశారు. సి.ఐ. కిషన్ నన్ను పోలీస్ స్టేషన్‌కి తీసికెళ్ళారు. 'నువ్వెక్కడ ఆ అమ్మాయిని తీసికెళ్ళిపోతావోనని భయపడ్తున్నారు వాళ్ళు. నిన్ను సెల్లో పడేద్దామనుకుంటున్నాను, ఏవంటావ్?' అన్నారు. 'పొరపాటున కూడా అలాంటి వెధవపని చేయాల్సిన అవసరంలేదు. 'పోనీ నిన్ను వదిలేస్తే ఏం చేద్దామనుకుంటున్నావ్?' అనడిగారు. 'ఈరోజు సాయంత్రమే నా పెళ్ళి కూడా' అంటే ఆశ్చర్యపోయారు. 'అవును, ఇవాళ సాయంత్రం రవీంద్రభారతిలో 'కన్యాశుల్కం' నాటకంలో నా పెళ్ళి ఘట్టముంద'ంటే 'సరే వెళ్ళు, నాటకానికి నేనూ వస్తాన'ని చెప్పి నాటకానికి వచ్చారు. కానీ సి.ఐ.కి, పిల్ల తల్లిదండ్రులకు లోలోన భయంగానే ఉంది. అందుకే పెళ్ళిపందిరిలో ఇద్దరు కానిస్టేబుళ్ళను మఫ్టీలో పెట్టారు. పోలీసులపై నమ్మకంలేక పిల్ల తండ్రి నలుగురు రౌడీలను కూడా పెట్టారు. ప్రేయసి మెడలో తాళి కట్టాల్సింది పోయి నాటకంలో భాగంగా పెళ్ళికూతురి గెటప్‌లో లుబ్ధావధానులుతో తాళి కట్టించుకున్నాను. ప్రతి మనిషీ ఎన్నో కలలు కంటాడు. కానీ జరిగేవి కొన్నే. డిప్రెషన్ వచ్చినపుడు కుంగిపోయి జీవితం ఐపోయిందనుకోకుండా ముందుకు సాగాలని తెలుసుకున్నాను.

చూసి కాదు చేసి ఆనందిస్తున్నా

నిజానికి నాది చాలా మంచి ఉద్యోగం. ఆ రోజుల్లోనే గెజిటెడ్ ఆఫీసర్ జీతం. అందులోనే కొనసాగినట్లయితే డిప్యూటీ డైరెక్టర్ క్యాడర్లో రిటైర్ అయ్యేవాడిని. కానీ ఉద్యోగిగా గుర్తింపు వేరు సినిమా ఆర్టిస్టుగా గుర్తింపు వేరు. ఒక ఉద్యోగిగా, ఆఫీసర్‌గా వచ్చే గుర్తింపు కొంతవరకే. అమెరికా మూడుసార్లు వెళ్ళాను. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో ఎవరన్నా తెలుగువాడు నన్ను చూసినట్లయితే 'మీరు ఫిల్మ్ ఆర్టిస్ట్ రాళ్ళపల్లేనా?' అని అడుగుతారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువాడు ఎక్కడున్నా నాకు గుర్తింపు లభిస్తోంది.

(ఇంకా వుంది)

దారి ఏది?



రాము, రఘు, హరిత, శృతి నలుగురూ శ్యామ్ అంకుల్ వాళ్లింటికి వెళ్లాలనుకున్నారు. ఒకరికి తెలియకుండా ఒకరు అంకుల్‌కు ఫోన్ చేసి, వాళ్లింటికి ఎలా రావాలో అడిగి తెలుసుకున్నారు. ఆయన చెప్పినదాన్ని బట్టి రూట్ మ్యాప్ కూడా వేశారు. పైనున్న బొమ్మ శ్యామ్ అంకుల్ వాళ్ల ఇంటికి వెళ్లే దారి. కింద వున్నవి నలుగురు స్నేహితులు వేసిన బొమ్మలు. వాటిల్లో శ్యామ్ అంకుల్ ఇంటికి వెళ్లే దారి ఏదో మీరే చెప్పండి.







కనుక్కోండి

నేస్తాలూ... పార్కులో కేరింతలు కొడుతున్న పిల్లల బొమ్మలు చూశారు కదా. ఈ రెండు బొమ్మలూ చూడ్డానికి ఒకేలా ఉన్నాయి కదూ. అయితే ఈ రెండిట్లో చిన్న చిన్న తేడాలు ఓ పదిదాకా ఉన్నాయి. అవేంటో మీరే కనిపెట్టాలి. మరి ప్రయత్నించండి.

గాలి మర

చిన్నారులూ... మీకు కాగితం ఫ్యాన్ గురించి లుసుకదా. గాలి తగిలినప్పుడల్లా అది గిరగిరా ుగుతుంటుంది కదా. అలాంటిదే ఈ గాలిమర కూడా. మరి న్నెలా తయారుచేయాలో తెలుసుకుందామా.

గాలిమర తయారీకి ఏమేం కావాలంటే... పాల పౌడర్ డబ్బా, కు, హోల్ పంచ్, దారం.

ఎలా చేయాలంటే... డబ్బా మీద ఒకవైపు పెన్సిల్‌తో చతురస్రాన్ని గీయండి. చాకుతో దాని మూడువైపులా రించండి. ఇప్పుడు కత్తిరించిన భాగాన్ని మెల్లగా వెనక్కి లాగండి. ప్పుడు అది చూడ్డానికి తెరిచిన తలుపు మాదిరిగా ఉంటుంది. ాగే నాలుగువైపులా తలుపులు ఏర్పాటుచేయండి. ఇప్పుడు డబ్బా భాగంలో హోల్‌పంచ్‌తో రంధ్రం చేయండి. అందులో నుండి రాన్ని పోనిచ్చి, ముడేయండి. గాలి మర రెడీ.

దీన్ని మీ వరండాలోగానీ, బాగా గాలి తగిలే టగానీ వేలాడదీయండి. ఇకచూడండి. గాలి ఎటువైపు ్తే అటు గాలిమర గిరగిరా తిరుగుతూ ఉంటుంది. మీద తళుకు కాగితాలు అంటిస్తే మెరుస్తూ కా బావుంటుంది. మరి మీరు కూడా ప్రయత్నించి చూడండి. ❖

రంగులు వేయండి

బుజ్జాయిలూ... ఇక్కడ కొన్ని బకెట్లున్నాయి. ఒక్కో బకెట్లో ఒక్కో రంగు ఉంది. వీటితోనే మీరు పైనున్న బొమ్మకు రంగులు వేయాలి. ఏ రంగు ఎక్కడ వేయాలో కూడా సూచించాం. మరి ఆలస్యమెందుకు? వెంటనే పని మొదలుపెట్టండి.

చిన్నారి చిత్రకారులు

వై.కృష్ణమూర్తినాయుడు,
7వ తరగతి,
ప్రతిభా కాన్వెంట్,
మల్లమ్మపేట, బొబ్బిలి (మం),
విజయనగరం జిల్లా.



బి.శ్రావణ్,
9వ తరగతి,
రామకృష్ణ మిషన్
హైస్కూల్, సీతానగరం,
గుంటూరు జిల్లా.

టి.హరిత,
7వ తరగతి,
ఎ.పి.ఆర్ హాస్టల్, భద్రాచలం,
ఖమ్మం జిల్లా.

అట్టమీది కథ

డా॥ కాకర్లమూడి విజయ్

అడ్రస్ లేని ఉత్తరాలు

కాలం చాలా విచిత్రమైనది. అది కదిలేకొద్దీ దానితోబాటు ఎన్నో విషయాలను మార్చుతుంది. కొత్తవాటిని చేర్చుతుంది. పాతవాటిని మరుగున పడేస్తుంది. అందుకే కాలంతోబాటు మార్పు సహజం. ఆ మార్పు మన జీవనవిధానంపై ప్రస్ఫుటమైన ప్రభావం చూపుతుంది. అప్పటివరకూ లేనివాటిని అందించటం ఒక లాభమైతే, ఉన్నవాటిని మాయం చేయడం నష్టమేగా! మనకు తెలీకుండానే కొన్ని అందమైన అనుభూతులు, ఆనందకరమైన అలవాట్లను కోల్పోతాం. అలా కోల్పోయిన వాటిలో ఉత్తరాలు రాసుకోవడం ఒకటి.

మన జీవితాలపై టెక్నాలజీ దాడిచేయక మునుపువరకూ ఉత్తరాలే మన సమాచారవ్యవస్థకు బీజాలు. సుదూరంలో ఉన్న బంధువుల బాగోగులు తెలుసుకోవడానికీ, మంచి చెడ్డలు తెలియజెప్పడానికీ, శుభవార్తలూ, దుర్వార్తలూ అందించడానికీ, అందుకోవడానికీ... అన్నిటికీ ఉత్తరాలే దారి.

ఉత్తరాల్లో ఉండేది ఉత్త వ్రాలు మాత్రమే కాదు. రాసేవారి మనసు, మమత, అనుభవాలూ అనుభూతులూ. ఆశలూ, ఆశయాలూ, బాధలూ భయాలూ, ఆనందం, ఆందోళనా, పలకరింపు, ఆశీస్సు, ప్రోత్సాహం, ప్రోద్బలం, గౌరవం గారాబం... ఒకటేమిటి... ఉత్తరాలు సర్వ ఉద్వేగ సమాహారాలు.

ఉభయకుశలోపరి బాపతు ఉత్తరాలను మినహాయిస్తే లేఖలు కథలు చెబుతాయి, కవితలల్లుతాయి. ఒకరు పొందిన అనుభూతుల్ని మరొకరు పొందేలా చేస్తాయి. కలల్లో తేలేలా చేసినా, కలతల్లో ముంచేసినా లేఖలకే చెల్లింది.

ఉత్తరాలు వ్యక్తిగతవే అయినా అవి సమాజాభివృద్ధిలో భాగం అయ్యాయి. వాటివల్లే చరిత్రలు తయారయ్యాయి. వాటివల్లే చరిత్రలు తారుమారయ్యాయి. వాటివల్లే స్ఫూర్తి. వాటివల్లే కీర్తి. అనుభూతులను, అభిప్రాయాలను అభివ్యక్తం చేయడానికి ఉత్తరాలు సరైన సదుపాయాలు. ఎదుటపడి ముఖక్షేత్ర సందర్శనం చేసుకోకపోయినా సరే, పరిచయాన్ని పరిమళంలా వ్యాపింపజేసేది ఉత్తరం. ముఖతః పలకరిస్తేనే పలకరింపు అనే భావనకి స్వస్తి పలికి అపరిచితుల మధ్య కూడా పరిచయాన్ని నెలకొల్పి సుదీర్ఘకాలం స్నేహంలా కొనసాగింపజేసే సాధనం ఉత్తరం.

అయితే ఇటువంటి అద్భుతమైన సమాచార సాధనం ఇప్పుడు కనిపించడం కరువైపోయింది. ఎంత అత్యాధునిక అద్భుత సమాచార సాధనమైనా ఉత్తరాల స్థానాన్ని అందుకోలేదు. అందుకు కారణం ఉత్తరం కేవలం సమాచార మార్పిడి కాదు. దాన్ని మించిన అనిర్వచనీయమైన అనుభూతులు మోసుకొస్తుంది. ఎదుటపడి మాట్లాడడంకన్నా దగ్గరితనాన్ని ఇచ్చేది ఉత్తరమే. కానీ మీటనొక్కి మొక్కుబడిగా మాట్లాడే టెలిఫోన్లూ... సొల్లుకబుర్ల సెల్‌ఫోన్లూ... భాషతో సంబంధంలేని ఇ-మెయిల్లూ... దేనితోనూ సంబంధంలేని ఎస్సెమ్మెస్‌లూ... వచ్చాక మన జీవితమే 'డిజిటల్' అయిపోయింది.

ఉత్తరాలు రాసే తీరిక లేకపోవడం పక్కనపెడితే అసలాకోరిక కూడా చచ్చిపోవడం బాధాకరం. ఈ కొత్త తరానికైతే అసలు ఉత్తరాలనేవి ఉండేవి, వాటిని చేత్తోరాయడం జరిగేదనే విషయం కూడా తెలియని అజ్ఞానాన్ని ఆశ్చర్యంతో ప్రకటించడం ఫ్యాషన్. పొడిపొడిమాటలతో ఇ-మెయిల్లూ... ఎస్సెమ్మెస్‌లూ... పంపించుకోవడం ఈనాటి బాట.

'అబ్బా లెటర్సంటే చాలా ఓల్డ్‌ఫ్యాషన్ కదండీ... మోరోవర్ దే టేక్ ఎ లాంగ్ టైమ్ టు రీచ్' అన్న ఓ కాలేజీ అమ్మాయి మాటే ఇవాల్టి యువతరం స్పందనగా తీసుకోవచ్చు.

నిజమే ఉత్తరం రాయాలంటే కాస్త



విస్తారమైన వ్యవహారమే. కాగితం, కలం, కవరూ, స్టాంపూ, పోస్టాఫీసూ... సమయమూ... విషయమూ... ఇన్ని ఉండాలి. అయినా సరే, ఉత్తరాలు రాయడాన్ని కళస్థాయికి తీసుకెళ్లినవాళ్లూ ఉన్నారు. అటువంటి ఉత్తరాన్ని చిరకాలం దాచుకున్నవాళ్లూ ఉన్నారు.

రంగుల కాగితాలూ, కవర్లూ, అందమైన స్వదస్తూరితో పంచుకున్న సీరియస్ సబ్జెక్టులూ, స్వీట్‌నథింగ్‌లూ, పోస్ట్‌మాన్‌కోసం ఎదురుచూపులూ... పదిలంగా దాచుకుని పదేపదే చదువుకోవడాలూ... ఇవన్నీ మన టెక్నాలజీ ఇస్తుందా అనిపిస్తుంది.

ఇప్పుడుత్తరాలంటే ప్రభుత్వాఫీసుల్లో తాఖీదులూ, అర్జీలూ, ఉద్యోగాలకు అప్లికేషన్లూ, అట్నుంచి రిజెక్షన్లూ... ఇవే.

'ఏమున్నయ్ సార్! బ్యాంకోళ్ల లెటర్లు, మ్యాగజైన్లు... గివే మేం తీసుకస్తం' అన్నాడు రాజారాం అనే పోస్ట్‌మాన్. మామూలు ఉత్తరాలు, ఇన్‌లాండ్ లెటర్లు, కనీసం కార్డులు కూడా తక్కువైపోయాయన్నది అతని అభిప్రాయం. అసలు పోస్టాఫీసుని వాడుకోవడమే తక్కువైపోయింది. ఇంకొంత కాలంలో పోస్టాఫీసు వ్యవస్థే ఉండకపోవచ్చు' అంటోన్న ఓ పోస్టుమాస్టరు మాటల్లో వాస్తవం ఉంది.

క్రీస్తుపూర్వం 400-500 సంవత్సరాల ప్రాంతం నుండి అమలులో ఉన్న పోస్టు వ్యవస్థ పతనానికి కారణం ఏమై ఉంటుంది? 'అందుకు కారణం ఉత్తరాలు రాయడం తగ్గడమూ, వ్యాపార ఉత్తరాల పంపిణీకి కొరియర్ సంస్థలు రావడమూ' అంటారు రాజేశ్వరరావుగారు. అరవయ్యోవడిలో ఉన్న ఆయన దగ్గర రెండు ట్రంకుపెట్టెల నిండా ఉత్తరాలున్నాయట.

'ఇప్పుడు మా అబ్బాయికి నెలకి అయిదారు క్రెడిట్‌కార్డుల అప్పుల బిల్లులు, అదేదో కంప్యూటర్ పుస్తకమూ పోస్టులో వస్తాయి' అన్నాడాయన. కొంచెం అటూఇటూగా అందరి పరిస్థితీ ఇదే.

మరో కారణం విదేశీకంపెనీల ఉద్యోగాలు, విదేశాలలో స్థిరపడటాలు. ఈ రెండు పరిస్థితులు కూడా తీరుబడిగా ఉత్తరాలు రాసుకునే/ అందుకునే వీలు కల్పించడం లేదు.

'నేను రాసిన ప్రేమలేఖలే మాపెళ్లికి దారితీశాయి. ఇంకా మేమిద్దరమూ మా పాత ఉత్తరాలను చదువుకుంటూ సరదాపడుతుంటాం' అన్నాడు షకీల్. షకీల్ చక్కని తెలుగులోనే ఉత్తరాలు రాశాడు. ఆడ-మగ స్నేహంలో ఉత్తరాల ద్వారా అపూర్వ సృజనాత్మకత, అవ్యక్త అనుభూతులూ లిఖితమయ్యేవి.

'ఈరోజుల్లోనూ కమ్యూనికేషన్ ఉంది. ఉత్తరాలూ ఉన్నాయి. అయితే సులువుచేసే వీలు అందుబాటులో ఉంటే ఎందుకు కష్టపడాలి? ఉత్తరాల విషయంలోనూ అదే జరిగింది' అన్నాడు రమణ. అతను ఒక ఎమ్ఎన్‌సిలో పరాయిదేశానికి పనిచేసే కంప్యూటర్ నిపుణుడు. 'ఏకంగా మాట్లాడే వీలే ఉన్నందున ఇక ఉత్తరాల అవసరమే రాదు' అన్నాడతను.

'టెక్నాలజీ లేని రోజున మరో దారిలేక ఉత్తరాలు ఉచ్ఛస్థితిలో ఉన్నాయి. మళ్లీ ఆ దశ రావడం బహుశా జరగదేమో' అన్న అనుమానాన్ని వ్యక్తపరిచాడు రమణ.

'ఎవరిష్టంవారిది. నేను మాత్రం ఇంకా సిరాకలంతో స్వంతంగా కాగితం మీద నా ఆలోచనల్ని ఉత్తరాలుగా రాస్తూనే ఉంటాను. అవి పంపేది నా భార్యకే. ఆ ఉత్తరాలు వచ్చేది మా ఇంటికే!' అంటారు రాజేశ్వరరావుగారు.

మనిషి యంత్రంగా మారి మొక్కుబడిగా జీవిస్తున్న కాలంలో తీరుబడి దొరక్కపోవడంలో ఆశ్చర్యంలేదు. పబ్‌లూ, క్లబ్‌లలో వీకెండ్‌పార్టీల జీవులకు ఇటువంటివేవీ పట్టవు, రుచించవు. వాళ్లకి ప్రతిదీ ఇన్‌స్టెంటే.

ఉత్తరాన్ని రాయడం ఒక కళ. రాసే ఆ కొద్దిసేపూ మన ఆలోచనల్ని అక్షరబద్ధం చేయడం ఒక అనుభూతి. అసలు లేఖాస్త్రం సంధించడం ఒక సృజనాత్మక క్రియ. మన లోపలిమాటల్ని స్వరరహితంగా వినిపించగలగడం

ప్రముఖ లేఖలు

పూర్వకాలంలో ఉత్తరాలు కేవలం కుశల ప్రశ్నలకే పరిమితమయ్యేవి కావు. ఎన్నో ముఖ్య విషయాలు, వివరాలు, నిర్ణయాలు ఉత్తరాల ద్వారా జరిగాయి. బైబిల్‌లోని క్రొత్త నిబంధనలోని 14 లేఖలు పౌలు అనే అపొస్తలుడు రాసినట్టు చెబుతారు. ఇవి క్రైస్తవం లోని విశ్వాసాలను, చర్చించడమే కాక క్రైస్తవాన్ని బాగా ప్రభావితం చేశాయి.

ప్రముఖ శాస్త్రవేత్త, మేధావి ఐన్‌స్టయిన్ తన అభిప్రాయాలను, ముఖ్యంగా అణుశక్తి వాడకంపై నిర్మొహమాట అభిప్రాయాలను, హెచ్చరికలను అమెరికా అధ్యక్షుడు రూజ్‌వెల్ట్‌కి, ఇతర స్నేహితులకీ లేఖల ద్వారా వ్యక్తపరిచాడు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్య సముపార్జనకై అనేక సంవత్సరాలు చెరసాలలో గడపవలసి వచ్చింది. తన కుమార్తె ఇందిరకు దూరంగా ఉండటం వల్ల దగ్గరుండి ఆమెకు విద్య నేర్పించలేకపోయాడు. అయినా జైలు నుండి కుమార్తెకు రాసిన ఉత్తరాలు ఆమెకు కావలసినంత విజ్ఞానాన్ని అందించాయి. దాదాపు 40 సంవత్సరాలపాటు తండ్రీకూతుళ్ల మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రపంచ చరిత్రనీ, వ్యక్తిత్వ వికాసాన్నీ, రాజకీయాన్నీ స్వతంత్ర సమరాన్నీ కలబోసిన లేఖలు.

మహాత్మా గాంధీ 1939 జూలై 23న, తిరిగి 1940, డిసెంబర్ 24న ప్రపంచశాంతి కోసమై హిట్లర్‌కి రాసిన రెండు లేఖలు కూడా ప్రసిద్ధిగాంచాయి.

తరువాత చైనీయులు, రోమన్లు దాన్ని మరింత అభివృద్ధిపరిచారు.

బాగా అభివృద్ధి చెందిన ప్రాచీన తపాలా వ్యవస్థ అగస్టస్ సీజర్ (క్రీ.పూ. 62-క్రీ.శ.14) కాలంలో కనిపించేది.

మధ్యయుగ ప్రాంతంలో పావురాలను, కుక్కలను, గుర్రాలను ఉత్తరాలు సరఫరా చేసేందుకు వాడేవాళ్లు.

మనదేశంలో మౌర్యులు - ప్రత్యేకించి చంద్రగుప్త మౌర్య కాలంలో (క్రీ.పూ 322) ఉత్తరాల రవాణా వ్యవస్థ ఉండేది. ఆ తరువాత షేర్ షా సూరి దానిని బాగా అభివృద్ధిపరిచాడు. బ్రిటీషువారి కాలంలో, తమ అవసరాలకు అనుగుణంగా తపాలా వ్యవస్థను 'కంపెనీ డాక్' పేరుతో మెరుగుపరుచుకున్నారు. 19వ శతాబ్దం మధ్యవరకూ ఉత్తరాలను కొరియర్ల ద్వారానే పంపించేవారు. ఈ సేవలలో ఉత్తరం అందుకున్న వారే దానికి ధర చెల్లించేవాళ్ళు, పోస్టు బాక్సులను ప్రధాన వీధులలో అమర్చడం పారిస్‌లో 1653లో మొదలైంది. అయితే కొరియర్లు తమ ఉద్యోగాలు పోతాయనే భయంతో ఆ డబ్బాల్లో ఎలుకల్ని వదిలేవారు.

పంపుతున్న ఉత్తరపు బరువునుబట్టి పంపేవారే ధర కట్టాలని 1837లో రోలాండ్ హిల్ నిర్ణయించాడు. 1840లో ప్రపంచపు తొలి స్టాంపు జారీ చేయబడింది. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో అతి పెద్ద పోస్టల్ వ్యవస్థ ఉంది. అత్యధికంగా ఉత్తరాలు రాసుకునే దేశం ఏదో తెలుసా, స్విట్జర్లాండ్! ప్రతి స్విస్ పౌరుడూ సంవత్సరానికి సరాసరి 655 ఉత్తరాలు పంపుతారట!

లేఖ.. కథాకమామిషు...

ఉత్తరాలు రాసుకోవడం ఎప్పుడు ప్రారంభమైందో ఇదమిద్ధంగా తెలీదు కానీ మానవుడు 'వ్రాయడం' నేర్చుకున్న కొద్ది కాలనికే ఇలా ఉత్తర ప్రత్యుత్తరాల అవసరం వచ్చి ఉండవచ్చు.

ఉత్తరాలను మరొకరికి చేర్చడానికి తొలిసారి వాడింది మానవ కొరియర్లనే. క్రీ.పూ. 2400 సంవత్సరాల క్రితం ఫారో రాజులు ఇటువంటి పద్ధతిలో ఉత్తరాలు పంపుకునేవారు.

మన కావ్యాలలో కూడా ఉత్తరాల ప్రస్తావన పుష్కలంగా ఉంది. తొలి రోజుల్లో వేగుల రహస్య సమాచారాలు, రాయబారాలు మౌఖికంగా జరిగినా రానురాను లిఖిత సమాచార ప్రసారాలు ప్రారంభమయ్యాయి. నలదమయంతుల మధ్య హంస మోసిన ఉత్తరాలు, మేఘసందేశాలు అటువంటివే!

పావురాలు మోసుకెళ్ళిన టపా, శునకాలు తెచ్చిన లేఖలు కూడా ఉత్తరాల అభివృద్ధికి పునాదులే.

చరిత్ర ప్రకారం ఈజిప్షియన్ల తర్వాత పర్షియన్లు క్రీ.పూ. 5550 - 700 కాలంలో తపాలా వ్యవస్థను ప్రారంభించారని తెలుస్తుంది. ఆ

లేఖలద్వారా సాధ్యమయ్యే అద్భుతం. ఆధునిక జీవనపు సాలెగూడులో చిక్కుకున్న మానవుడికి తన ఆలోచనల్ని అనుభూతులుగా మార్చుకోలేని దుస్థితి దాపురించింది. స్వంత దస్తూరీతో పట్టుమని పదివాక్యాలు కూర్చలేని దీనస్థితి ఆవరించింది. వీటికితోడు సాంకేతిక విప్లవం సరకొత్త సదుపాయాలు కలిగించి మరింత నిరాసక్తజీవిగా మార్చేసింది.

వేగం, తక్షణం వంటి వాటి ధాటికి ప్రాథమిక మర్యాదలూ, గౌరవాలూ, ఆనందాలూ, అనుభూతులూ మృగ్యమైపోతే ఇక అవి పంచుకోవడం ఎలా సాధ్యపడుతుంది?

కంప్యూటర్లు, సెల్‌ఫోన్ల ద్వారా సందేశాలు పంపుకోవడంలో వేగం ఉండొచ్చుగాక. కానీ స్వంత చేత్తో రాసుకోవడంలో ఉండే అవ్యక్త అనుభూతి అనుభవైక్యం కాదు. కట్టె... కొట్టె... తెచ్చె... వంటి పొడిపొడి మాటల ఉత్తరాలతో మనసు 'తడి' ఉండదు. ఎంత ఎదురుగా ఫొటో పెట్టుకున్నా ఆ ముక్తసరి లేఖలలో రాసిన వ్యక్తి ప్రత్యక్షం కాదు. అతని మనసు కనిపించదు. ఆ వ్యక్తి స్వరం వినిపించదు. వెరసి అటువంటి ఉత్తరాలు ఉత్తవే...!

ఉత్తరాలు రాయడం ఒక అనుభూతి అయితే... వాటికై ఎదురుచూడటం మరింత అపురూప అనుభూతి. ఏ ఉత్తరం ఏ కొత్త వార్తని మోసుకొస్తుందో, ఏ లేఖ ఏ విషయాన్ని విస్తరిస్తుందో అన్న ఉత్సుకత అనిర్వచనీయం. లేఖ లోపలి సంగతి ఆనందదాయకమే కావచ్చు... బాధాకరమే కావచ్చు... వివరణాత్మకమే కావచ్చు... విరహహేతులే కావచ్చు. కానీ ఉత్తరాలు ఎప్పటికీ ప్రత్యేకమే.

ఉత్తరాలు రాసుకోవడం ఆగిపోలేదు. కానీ తగ్గుతోంది. అదీ ఇంతకుముందు రాసుకునే వాళ్లలోనే... కొత్తతరానికి వాటవసరమే లేదు కాబట్టి ఆ పాతతరంతోనే ఉత్తరాలు రాసుకోవడం అంతరించిపోవచ్చు. దాంతోపాటే ఒకరకమైన సాంప్రదాయమూ మాయమైపోవచ్చు. 'ప్రియాతి ప్రియమైన నీకు', 'గంగా భాగీరథీ సమానులైన...' వంటి సంబోధనల్లోని ఆత్మీయత 'డియర్' లో లేదు. 'మళ్లీ మరో ఉత్తరంలో కలుసుకుందాం...' అన్న ఆకాంక్ష 'సీయూ...'లో రాదు. కానీ ఇవన్నీ ఇప్పటి తరానికి వివరించి బోధించేది ఎలా...? ఎవరు...? ఎప్పుడు...?

కంప్యూటర్ల దండయాత్రలో శిథిలమైపోయిన ఎన్నో మనోసంపదల్లో మరో మొహంజదరో వంటిది ఉత్తరం. అసలు జీవితంలో ఒక్కసారి కూడా కనిపించకపోయినా, కలవకపోయినా, లేఖలతో ఎదల మధ్య వారధి నిర్మించవచ్చు. స్నేహాన్ని పెంచవచ్చు. జీవనాన్ని సాగించవచ్చు.

కనుక మళ్ళీ ఉత్తరాలకి ప్రాణం పోద్దాం. మనల్ని మనం వ్యక్తపరచుకుందాం. మన అనుభూతుల్ని పంచుకుందాం. ఉత్తర కళని బతికించుకుందాం. ఉత్తరాలతో బతుకుదాం.

తల్లి మనసు తృప్తి కోసం

వేదగిరి రాంబాబు

శ్రీమతి కన్నాంబాళ్ చెన్నైలో సీనియర్ ఆపరేటింగ్ నర్స్‌గా పనిచేస్తోంది. సిన్సియర్‌గా తన వృత్తిచేసుకుంటున్న వ్యక్తి. ఆమె వయసు 59 సంవత్సరాలు. అయినా అలుపెరుగని స్త్రీ.

అది 2003 ఫిబ్రవరి 23వ తేదీ. కన్నాంబాళ్ తన ద్విచక్రవాహనం మీద వెళ్తున్నారు. ఇంతలోనే ఊహించని సంఘటన. ఘోరమైన యాక్సిడెంట్! బండిదెబ్బతినడంతోబాటు, కన్నాంబాళ్‌గారికి తీవ్రమైన గాయాలయ్యాయి.

ఆవిడ కుమార్తె చిత్రభారతి చిన్నపిల్లల డాక్టరు. తల్లీ కూతుళ్ళిద్దరూ వైద్యవృత్తిలో ఉన్నవారే. ఇద్దరికీ అనారోగ్య పీడితుల బాధలు తెలుసు. అందుకే సేవాభావంతో కృషి చేస్తున్నారు. డాక్టర్ చిత్రభారతికి తల్లి ఆరోగ్య పరిస్థితి అర్థమైపోయింది. కన్నాంబాళ్ బ్రెయిన్‌డెడ్ అయ్యారు. క్రమంగా మిగతా అవయవాలూ పనిచేయడం మానేశాయి. మరణం సంభవించే సమయం దగ్గర పడుతోంది. అదే జరిగితే శరీరాన్ని బూడిద చేయడమో, లేక మట్టిలో కలపడమో చేయక తప్పదు.

అలా కాకుండా ఆవిడ అవయవాల్ని దానం చేస్తే మరికొందరు ఆరోగ్యకర జీవితాన్ని పొందగలరు. ఆ పని చేస్తే తల్లిమనసు తృప్తిపడుతుందని కూడా అనిపించింది కూతురికి. వెంటనే బ్రెయిన్‌డెత్‌కు గురైన తల్లి అవయవాల్ని దానం చేసింది. చెన్నైలోవున్నా, వెల్లూరులోవున్నా, హైదరాబాద్‌లోవున్నా మోహన్‌ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ శాఖలు సంఘీభావంతో ఈ అవయవాలను మూడు ప్రాంతాలలో ఎక్కడైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవాళ్లకు కాన్నాంబాళ్‌గారి అవయవాల్ని వేరువేరు ప్రాంతాల్లో దానం చేశారు.

కన్నాంబాళ్ కళ్ళు ఇద్దరికి దృష్టి ప్రసాదించాయి. రెండు మూత్రపిండాలు ఇద్దరికి ప్రాణంపోశాయి. లివర్ మరొకరికి జీవాన్నిచ్చింది. ఇలా కన్నాంబాళ్ మరణిస్తూ ఐదుగురు మనుషులకు కొత్త జీవితాన్నిచ్చింది. ఇంతకన్నా జీవితానికి సార్థకత ఉంటుందా? ఎంతోమందికి ఇది ఆదర్శప్రాయం.

ఈ సంఘటన మరో విషయాన్ని మనకు చెబుతోంది. కులం, మతం, రాష్ట్రం, భాష ఈ బేధాలన్నీ మనం సృష్టించుకున్నవే. అందరి రక్తమూ ఎర్రగా ఉన్నట్లే, అందరిలోనూ ఒకేరకంగా నిర్మాణమైన అవయవాలున్నాయి. అందుకే ఒకరి అవయవాల్ని మరొకరికి అమర్చగలుగుతున్నారు. మనం మరణశయ్య మీదున్నప్పుడు జీవాన్ని నిలుపుకోవడానికి ఎవరి అవయవాలు దొరికినా స్వీకరించడానికి సిద్ధపడుతున్నప్పుడు బతికుండగా అందర్నీ అంత ఆత్మీయంగా ఎందుకు దగ్గరకు తీసుకోలేం? మరణం కొందర్ని దగ్గరకు చేరుస్తోందికాని సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడు ఎందుకు వికర్షించుకుంటారు? స్వార్థంతో ఎదుటివాళ్లని దెబ్బతీయాలని చూస్తారెందుకో...! చివరిక్షణాల్లో కాకుండా మనం అనారోగ్యంగా ఉన్నప్పుడే అవయవదానానికి అంగీకరిస్తూ, తదను గుణంగా చర్యలు(రిజిస్ట్రేషన్ వగైరా) తీసుకోవాలి. తమ వాళ్లందరికీ ఆ విషయాన్ని చెప్పి స్ఫూర్తినివ్వాలి.

ఇక్కడ మరో విషయాన్ని మనసులో ఉంచుకోవాలి. మనం అవయవదానం చేసినా బ్రెయిన్‌డెత్ జరిగిన తరువాతేకదా చేసేది అప్పుడే మనం 'డోనర్' అవుతాం. భవిష్యత్తు మనకి తెలీదు. ముందుముందు మనమే 'రిసీవెంట్' స్థానంలోకి రావచ్చుకూడా. ఎవరు డోనరవుతారో, ఎవరు రిసీవెంటవుతారో చెప్పడం కష్టం. ఇవాళ నేను అవయవదానానికి రిజిస్ట్రేషన్ చేసి డోనర్‌నని అనుకుంటున్నాను. హఠాత్తుగా ఊహించని అనారోగ్యం కలిగి 'రిసీవెంట్'గా కూడా మారవచ్చుగా...? అందుకనే అందరూ డోనర్స్‌గా రిజిస్టర్ చేసుకుంటే, రిసీవెంట్సవరైనా లబ్ధిపొందగలరు. ఇది మనందరం ఆలోచించాల్సిన, ఆచరణలో పెట్టాల్సిన విషయం.

*

కెడావర్‌డెత్‌లోని కుమారుని చూసి

కొడుకు చనిపోవడం ఖాయమని గ్రహించింది... కొంతసేపట్లో... అంత దుఃఖంలోనూ ఆ తల్లి ఓ నిర్ణయానికి వచ్చింది. కుమారుడి అవయవాల్ని దానం చేసింది. ఆ తర్వాత ఎవరో ఆమెను అడిగారట - 'ఒకపక్క కొడుకు చనిపోగా అంత బాధలోనూ అంతగొప్పపని ఎలా చేయగలిగారు...' అని 'నా కొడుకెక్కడ చనిపోయాడు? ఇప్పుడు నాకు పదిమంది పిల్లలు...' అందట ఆవిడ కన్నీరు బయటపడకుండా... ఆవిడ కుమారుడి అవయవాలు పదిమందికి దానంచేశారు. ఇప్పుడు ఆ పదిమందిని తన పిల్లలుగానే భావిస్తోందావిడ.

కొచ్చిన్‌లో ఎవరో కెడావర్‌డెత్‌కి లోనై అవయవదానాలు చేస్తున్నారు, రమ్మంటే లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్ డా॥ కంచుస్తంభం వి. సుబ్బారావు వెంటనే విమానంలో వెళ్ళారు.

తీరా వెళ్ళాక అక్కడో వ్యక్తి లివర్ మార్పిడి చేయకపోతే ప్రాణాలు కోల్పోయే స్థితిలో వున్నారు. అవయవాలు తీస్తున్న వైద్యులతో కెడావర్‌డెత్ జరిగిన వ్యక్తి తల్లి స్పందించిన తీరు అక్కడున్నవాళ్ళందరికీ కన్నీళ్ళు తెప్పించాయి. "మేం బాగా పేదవాళ్ళం. ఇంతవరకూ ఎవరికీ ఎటువంటి దానం చేయలేకపోయాం. ఇప్పుడు కొంతమంది ప్రాణాల్ని నిలిపే అవయవదానం చేసే అవకాశం వచ్చింది" - ఇవీ ఆ తల్లి దుఃఖసాగర గళంలోంచి వచ్చిన అమృతతుల్యవాక్కులు.

కథ

త్యాగం

వెంకట సుబ్బారావు కావూరి

"అమ్మా... అమా' కళ్లు తెరచీ తెరవకుండా తల్లిని పిలిచాడు శరత్.

"మీ అమ్మ ఇంటికెళ్లింది. వస్తుందిలే, పడుకో" అని చెబుతూనే మత్తు ఇంజక్షను ఇచ్చింది నర్సు.

"అమా, అమ్మా" అంటూనే తిరిగి మత్తులో కూరుకుపోయాడు శరత్.

తల్లి ఇక శాశ్వతంగా కానరాదన్న సంగతి తెలిసిన శరత్ అన్న సుధీర్ కళ్ళనిండా నీరు నిండగా మౌనంగా ఏడుస్తూ శరత్ మంచం పక్కనే కూలబడ్డాడు ఆసుపత్రిలో.

* * *

పొలాలు పదునయ్యే వర్షం పడి ఆరేళ్లయింది. పేరులో ప్రకాశం తప్ప జనజీవనంలో ఏ వికాసమూ లేని ఆ జిల్లాలోని 'ఈదుమూడి' గ్రామం కరువుతో అల్లాడుతోంది. ఆ ఊరి ఏరు మళ్లీ పారుతుందన్న నమ్మకం ఎవరికీ లేదు. ఏరుకు తోడు విజయవాడ నుంచి చెన్నయి దాకా బ్రిటిష్ పాలకులు తమ అవసరాల కోసం తవ్వించిన బంకింగ్‌హామ్ కాలువ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా ఆ ఊరికి సాగునీరందేది. అదంతా పదేళ్ల క్రితం. నాయకుల అండదండలతో కృష్ణానీటిని పై జిల్లాల రైతులు కింది జిల్లాలవారికి చుక్కరానీయటం లేదు. మే నెల తీరుగానే ఏడాదంతా తాగునీటి ఎద్దడి నాలుగేళ్ల నుంచీ ఆ ఊరికి సాధారణమయింది.

వంద ఎకరాలున్న రైతులు కూడా కరువు బారినపడి, తిండికీ, బట్టకూ అల్లాడుతున్నారు. ఇక చిన్న, సన్నకారు రైతుల దుస్థితీ, దళితుల, బలహీన వర్గాల జీవనం గురించి చెప్పే పనేలేదు.

సాత్వికులన్న పేరున్న ఈదుమూడి వాసులు ఇప్పుడు ఏ బాటసారన్నా మంచినీళ్లడిగితే కొట్టేంత పనిచేస్తారన్న అపవాదూ వచ్చింది. అంతో ఇంతో పాడి ఉన్నందున దప్పిక తీర్చడం తప్పనిసరయితే ఆసాముల ఇళ్లల్లో మాత్రం ఒకటికి రెండుసార్లు టీ ఇస్తుంటారు. ప్రకృతి ప్రకోపానికీ, పాలకుల నిర్లక్ష్యానికీ గురయి పంటలు పండక, కాస్తోకూస్తో పండినా ధరలు గిట్టక వ్యవసాయం ఎగసాయం అయింది. రైతులు అప్పుల సుడిగుండంలో ఇరుక్కుని విలవిల్లాడుతున్నారు.

వెంకటేశ్వరరావు ఆరెకరాల రైతు. మూడు లక్షల అప్పు కుప్పపడింది. అయినా ప్రాథమిక పాఠశాల గడప దాటని ఆయన చదువు అవసరాన్ని గుర్తించి తన ఇద్దరు బిడ్డల్నీ అష్టకష్టాలు పడి చదివిస్తున్నాడు. అమ్ముడు పోయే వస్తువులన్నింటినీ తెగనమ్మి దాంతో తినీతినక రోజులు గడుపుతోందాకుటుంబం.

లక్షరూపాయల బకాయి పేరుకుపోయిందంటూ సహకార బ్యాంకు అధికారులు పొలాన్ని స్వాధీనం చేసుకున్నారు. కిరాణా వ్యాపారి వరదయ్య తన అప్పుకుగాను ఇంటిని తీసేసుకున్నాడు. కాళ్లావేళ్లాపడితే ఈ ఇంటి పక్కనున్న జానెడంత స్థలాన్ని మాత్రం గుడిసె వేసుకునేందుకు వదిలాడు. ఇంకా నలుగురికి లక్షాపాతికవేలదాకా అప్పు మిగిలే ఉంది. వాళ్లు రోజూ ఇంటిచుట్టూ తిరుగుతూ తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు.

వెంకటేశ్వరరావు ఓ రాత్రివేళ తన పొలానికి వెళ్లి పురుగులమందు తాగి కట్టెయ్యాడు. దాయాదులు చేయందించడంతో కర్మకాండలు పూర్తయ్యాయి. ఇక ఆ ఊర్లో ఉంటే అందరూ ఆకలికి బలవటం తప్ప బతికే మార్గం కనపడలేదు. మిగిలిన తట్టాబుట్టా సర్దుకుంటుండగా అప్పులోళ్లు వచ్చిపడ్డారు మళ్లీ. బతికి బాగుంటే తీరుస్తామని వెంకటేశ్వరరావు భార్య మంగాయమ్మ చేతులు పట్టుకుని చెప్పింది. అయినా అప్పు తీర్చేదాకా ఊరిడిచి పోవడానికి వీల్లేదని అడ్డంపడ్డారు. ఆమె తెగించింది. చేతనయింది చేసుకోమని ఎదురు తిరిగింది. బిడ్డలిద్దర్నీ వెంటబెట్టుకుని ఒంగోలు బస్సెక్కింది.

* * *

తల్లీబిడ్డలు 'కొండమిట్ట'కు చేరి, కంకర కొట్టే పనికి కుదిరారు. బొచ్చె కంకర కొడితే ఐదు రూపాయలు ఇస్తున్నాడు కాంట్రాక్టరు. ముగ్గురూ ఉదయాన్నే పని మొదలుపెట్టి సాయంత్రానికి 15 బొచ్చెల కంకర కొడుతున్నారు. అలా 75 రూపాయలు చేతబడుతోంది రోజూ. వాళ్లుండేందుకు ఓ గుడెసె చూపించాడు కాంట్రాక్టరు దానికి నెలకు పాతిక రూపాయలు అద్దె.

మే నెల. మిట్ట మధ్యాహ్నం వేళ. పడమటిగాలి ముఖాల్ని పగలగొడుతోంది. వీధుల్లో జనసంచారమే లేదు. పేదవాళ్లు నీడపట్టును వెదుక్కుంటే, అంతో ఇంతో ఆదాయాలు ఉన్నవాళ్లు కూలర్లు, ఏసీల చల్లదనంలో సేదదీరుతున్నారు. రెండు వేలన్నా పోయలేని మధ్యతరగతి జనం ఇళ్లకు గోనెపట్టాలు కట్టి వాటిని నీళ్లతో తడుపుకుని బతుకుతున్నారు.

చెట్టుకిందచేరి కంకర కొడుతున్న సుధీర్ అమ్మా అంటూ కూలబడిపోయాడు. మంగాయమ్మ ఏడుస్తూ కేకలు పెట్టడంతో అక్కడికి దగ్గరలోని గెస్ట్‌హౌస్‌లో ఉన్న కాంట్రాక్టరు పరిగెత్తుకుంటూ వచ్చాడు. సమస్య తనకెక్కడ చుట్టుకుంటుందోనని ట్రాక్టరును సిద్ధంచేసి సుధీర్‌ను ప్రభుత్వాసుపత్రికి పంపాడు.

రెండు మూత్రపిండాలూ పాడయ్యాయని సుధీర్‌ను పరీక్షచేసి తేల్చి చెప్పాడు డాక్టరు సదానందరావు. ఎవరయినా దానం చేసిన మూత్రపిండాన్ని ట్రాన్స్‌ప్లాంట్ చేయకపోతే ఎన్నాళ్ళో బతకడని వివరించాడాయన. స్వాతంత్ర్య సమరయోధుడు చెంచయ్య పేరిట ఆయన మనవడు ఏర్పాటుచేసిన ట్రస్ట్ సాయంతో తాను ఆపరేషన్‌ను చేస్తానని హామీ ఇచ్చాడు. మూత్రపిండం ఇచ్చేందుకు మంగాయమ్మే ముందుకొచ్చింది. పెద్ద కొడుకు సుధీర్‌కు తిరిగి రెండో మారూ ప్రాణం పోసింది.

* * *

ఆరు మాసాలు గడిచాయి. రోజూ జ్వరం వస్తుంటే రెండో కొడుకు శరత్‌కు వారం రోజుల తర్వాత ఆసుపత్రికి తీసికెళ్ళింది. అతడిని పరీక్షించి డాక్టరు చెప్పిన దాంతో మంగాయమ్మకు పిడుగుపడినంత పనయ్యింది. కళ్లు తిరగ్గా తలపట్టుకుని అక్కడే కూలబడింది. ఆమెకు పరిచర్యలు చేయించడం డాక్టరు వంతయింది. శరత్‌కు రెండు మూత్రపిండాలూ పనిచేయటం లేదని ఆమె తేరుకున్నాక తేల్చి చెప్పాడు డాక్టరు సదానందరావు. అత్యవసరంగా ఆపరేషను చేయకపోతే ఏదో ఓ క్షణాన చెప్పాపెట్టకుండా ప్రాణం పోవడం ఖాయమనీ హెచ్చరించాడు. మూత్రపిండం దానమిచ్చేవాళ్లను చూసుకోమన్నాడు.



తన కళ్లముందే కొడుకు పోతాడన్న మాటల్ని జీర్ణించుకోలేకపోతోంది మంగాయమ్మ. ఏడుస్తూనే ఆలోచిస్తోంది. ఆలోచిస్తూనే ఏడుస్తోంది. రేపోమాపో రాలిపోయే తాను బతకటం కన్నా కొడుకు బతకటమే మేలని నిర్ణయించుకుంది. తన బిడ్డకు నూకలు చెల్లబోతున్నాయన్న ఆలోచనే తట్టుకోలేకపోతోంది ఆమె. అదే జరిగితే తాను బతకటం దండగనుకుంది ఆ తల్లి.

ఆమె ఒక నిర్ణయానికి వచ్చింది. లేచి డాక్టరు రూములోకి వెళ్ళింది. తన ఆలోచనను ఆయనకు చెప్పింది. ఆమె మాటలు విని మొదట స్తబ్దుడయ్యాడు డాక్టరు సదానందరావు. ఇప్పటికెన్నో మూత్రపిండాల ఆపరేషన్లు చేశాడాయన. కానీ ఏనాడూ ఇలాంటి స్థితి ఎదురుకాలేదు. ఇంత పెద్ద త్యాగాన్ని సినిమాల్లో తప్ప ఎన్నడూ వినలేదు. పెద్ద కొడుక్కి ఒక మూత్రపిండాన్నిచ్చి, మళ్లీ రెండో బిడ్డకూ మరో మూత్రపిండాన్నిస్తానని చెబుతుంటే నోటమాట పగల్లేదు సదానందరావుకి. రెండో మూత్రపిండం ఇస్తే బతకవని నచ్చజెప్పబోయాడు. ఆ విషయం తనకు తెలుసంది ఆమె. చట్టం ఊరుకోదన్నాడు డాక్టరు. అలా చేస్తే తాను జైల్లో ఊచలు లెక్కపెట్టాలని భయం నటించాడు. కాళ్లావేళ్లా పడుతూ కన్నీళ్ల పర్యంతం అయింది. చేసేది లేక ఆమెను మరుసటి రోజు రమ్మన్నాడు.

ఆ రాత్రంతా ఆలోచించాడు సదానందరావు. తప్పు చేసయినా ఆ తల్లి కోరికను తీర్చటమే మేలన్న నిర్ణయానికొచ్చాడు. ఎలా చేయాలి? అదే అసలు సమస్య. అన్నింటికన్నా చట్టం పెద్ద ఆటంకం. దొరికితే అంతే సంగతులు. దేశం ఒకేసారి తగలబడుతున్నంతగా గోల ప్రారంభమవుతుంది. అప్పుడు చేసేది లేక ప్రభుత్వం చట్టమూ, చట్టుబండలూ అంటుంది. కేసులు, కోర్టులు, సాక్ష్యాలు, విచారణలు, వాదప్రతివాదాలు, చర్చోపచర్చలు, శిక్షలు... ఓహ్ అవన్నీ తట్టుకోవడం వ్యక్తిగా కష్టం. అంతకన్నా చావటమే మేలనిపిస్తుంది. రెండో కంటివాడికి తెలియకుండా చేయగలిగితే ఆ తల్లి కన్నీరు తుడవొచ్చు. అది ఎలా?

చకచకా సాగుతున్నాయి సదానందరావు ఆలోచనలు. అమ్మ కోరిక తీర్చేందుకు ఆయన మదిలో ప్లాను రూపొందింది. మరుసటిరోజే మంగాయమ్మ సదానందరావు సొంత ఆసుపత్రిలో చేరింది. గుండెపోటని ఐపి కార్డులో రాశారు. బతకటం కష్టమని చెప్పి ఆమెను ఐసియు, అందులోనూ స్పెషల్‌రూములోకి మార్చారు.

శరత్‌కు మూత్రపిండం అమర్చే ఆపరేషను ఆ మరుసటి రోజు జరిగింది. మంగాయమ్మ తనువు చాలించింది. ఆవిడ తన పెద్దకొడుకు సుధీర్‌తో ముందే ఒట్టేయించుకుని ఒప్పించినట్లు ఆఘమేఘాలమీద ఆమెను ఖననం చేశారు.

తల్లి తప్ప వేరెవరూ చేయలేని త్యాగమది.

ఇలాంటి దుర్భర కష్టాలనే అనుభవిస్తోన్న

అనంతపురం తల్లికి అంకితం

- రచయిత

*

మనమూ-మన నమ్మకాలు

మొలకలపల్లి కోటేశ్వరరావు

ఉదయమే పిడుగులు పడినట్లుగా "ఠప్ ఠప్... ధన్ ధన్... " అని వస్తోన్న శబ్దానికి ఒక్క ఉదుటున మెలకువ వచ్చింది.

"ఏమైంది? ఏమిటా శబ్దం?" అని మంచం మీదనుంచి లేచి బయటికి వచ్చి చూస్తే, ఏముంది ఆంజనేయులు ఇంటి ముందున్న ప్రహరీగోడను పదిమంది కూలీలు గడ్డపలుగులూ, పెద్దపెద్ద సుత్తులూ తీసుకుని పగులగొడుతున్నారు.

ఆంజనేయులు కూలీలతో నవ్వుతూ మాట్లాడుతూ, దగ్గరుండి చైనాగోడలాంటి గోడను కూలగొట్టిస్తున్నాడు. నిక్షేపంలాంటి గోడ...! విశాలమైన ఇంటిముందు తీర్చిదిద్దినట్లు కట్టిన గోడ. దాదాపు 35, 40 మీటర్ల పొడవు ఉంటుంది.

"ఏంటి బాబాయ్? ఏం చేస్తున్నారు? బంగారంలాంటి గోడను పగులగొడుతున్నారెందుకు?" అని ఆశ్చర్యంగా అడిగాను.

"బంగారం లేదూ, శింగారం లేదూ, గోడ వాస్తు బాగులేదబ్బాయ్. పడమర నుంచి తూర్పువైపు వంపు వుండాల్సింది. తూర్పునుంచి పడమరవైపు వంపు తిరిగింది. పోయినసారి చెప్పిన సిద్ధాంతి సరిగా చూసి చెప్పలేదు"

"ఎప్పుడో ఎనిమిదేళ్ల క్రితం కట్టిన గోడ కదా... ఇప్పుడు కొత్తగా తెలిసిందా బాబాయ్, వాస్తు బాగులేదని..."

"మా మనవరాలికి జలుబు చేసిందోయ్. వారంరోజులు సతమతమైపోయిందనుకో... డాక్టర్‌కి చూపెట్టినా తగ్గలేదు. కారణం ఏమైవుంటుందీ అని ఆలోచిస్తే ఇదీ...! ఈ వాస్తులోపం వల్లే పిల్లకి జలుబు చేసింది"

"అది కాదు బాబాయ్..."అంటూ ఆయనకేదో చెప్పబోయి నోర్మూసుకున్నాను.

ఎవరు చెప్పినా ఆయన వినే రకం కాదని గుర్తొచ్చి.

ఆయనకి ముత్తాతలూ, తాతలూ సంపాదించి పడేసిన ఆస్తులు అపారంగా ఉన్నాయి. వాటితోబాటే అపారమైన మూఢనమ్మకాలూ ఉన్నాయి. పైగా మొండి. పిసినారి. పిల్లికి బిచ్చం వేయడు. పదిపైసలైనా ధర్మం చేయడు. అందుకే మస్తుగా డబ్బు బ్యాంకుల్లోపడి మూలుగుతోంది.

డబ్బులు ఖర్చు చేయడానికి వెనుకాడినా చిలక జోస్యం దగ్గర్నుంచీ, చేతులు చూసి జ్యోతిష్యం చెప్పుకుని బతికే సన్నాసుల వరకూ ఎవరొచ్చినా వాళ్లను సాదరంగా ఆహ్వానించి, వాళ్లకవసరమైన ఏర్పాట్లు చేసి, ఆతిథ్యమిచ్చి, వాళ్లు చెప్పిన పిచ్చిమాటలన్నీ నమ్మి మైమరచిపోతుంటాడు.

మూడు నెలల క్రితం ఆయన భార్య బాత్‌రూంలో బారెడెత్తున పేరుకుపోయిన పాచికి జర్రున కాలుజారి పడింది. కాలు బెణికి పదిరోజులపాటు మంచం దిగలేదు. ఇంటివెనుకనున్న విశాలమైన స్థలంలో కుడివైపున బాత్‌రూం, లేవటరీ ఉండేవి.

సిద్ధాంతి వచ్చి "హవ్వ! బాత్‌రూం ఇంటికి నైరుతీదిక్కున ఉండటం ఏమిటీ? పెద్ద దోషం. ఎంతో అరిష్టం. అసలు అటువైపు ఉండనే ఉండకూడదు. ఇటువైపు కట్టించండి. బాత్‌రూం అటువైపు వుండటం వల్లే మీ ఆవిడకు కాలు జారింది. అదే కారణం" అని చెప్పాడు.

మూడో నాటికే ఆ వైపు బాత్‌రూం, లెట్రిన్ కూలిపోవడం, ఇటువైపు కొత్తవి తయారు కావడం జరిగిపోయాయి.

ఇంటికి ముందు చక్కగా కాయలు కాసే మామిడిచెట్టు ఉండేది. రెండేళ్ల క్రితం ఆయన భార్యకి కామెర్లు అయ్యాయి. ఎవడో సిద్ధాంతి వచ్చి, "ఇంటి ముందు మామిడిచెట్టు మహమ్మారి లాంటిదండీ...! ఉండకూడదు. నిద్రలేచి పాచి ముఖంతో పచ్చటి ఆకు ఎలా చూస్తారూ...? అలా చూడబట్టే ఆమెకి కామెర్లు అయ్యాయి. ఇంటి వెనుక ఉంటే పర్లేదుగానీ, ఇంటిముందు ఉండటం మాత్రం అరిష్టం!" అని చెప్పాడు. అంతే. మరుసటిరోజే మామిడిచెట్టు ముక్కలై, తలుపుచెక్కలైపోయింది. ఆయన భార్య నెత్తీనోరూ కొట్టుకుని మొత్తుకున్నా దిక్కూ మొక్కూ లేదు.

ఆంజనేయులు వాళ్లది పెద్ద ఇల్లూ, లోగిలీ... దాదాపు పదిహేను ఏళ్లనించీ వాస్తు సిద్ధాంతులు చెప్పారని ఎప్పుడూ ఏవో పనులూ... మార్పులూ... మరమ్మత్తులూ... చేస్తూనే ఉన్నాడు.

వాస్తు అంటే అది నిజమైన, వాస్తవికమైన సిద్ధాంతం కాదు గదా! ఒకరు ఆవైపు గోడ కూలగొట్టమంటే... మరొకరు ఈవైపు గోడ కూలగొట్టమంటారు. ఒకరు అటు వాకిలి ఉండకూడదంటే... ఇంకొకరు ఇటు ఉండకూడదంటారు. ఒకరు చెప్పేదానికీ... మరొకరు చెప్పేదానికీ ఎలాంటి పొంతనా ఉండదు. ఎలాంటి సామీప్యతా కుదరదు. ఏ ఇద్దరు వాస్తు సిద్ధాంతులు చెప్పినవి తీసుకున్నా పరస్పర విరుద్ధంగా వుంటాయి. అది నిజంగా సరైన సిద్ధాంతమే అయితే ఒకరు చెప్పినదానికీ, మరొకరు చెప్పినదానికీ ఎలాంటి వైరుధ్యం వుండకూడదు. ఇద్దరు చెప్పిన దాని మధ్యా అసలు తేడాయే రాకూడదు. రెండు రెళ్లు నాలుగు. ఎవరు చెప్పినా... ఎక్కడ చెప్పినా... అంతే. మరి తేడా వస్తోంది ఎందుకంటే అది ఆధారం లేని ఒక పిచ్చి నమ్మకం, మూఢనమ్మకం కాబట్టి!

నైరుతి, వాయువ్యం, ఆగ్నేయం, ఈశాన్యం - వాస్తు సిద్ధాంతులు ఇలా దిక్కుల్ని ఉటంకిస్తూ సామాన్య ప్రజల్ని ఊదరగొట్టడం, బెదరగొట్టడం చేస్తున్నారు. మనిషన్న తర్వాత రోగంరొష్టూ రాకుండా వుండవు కదా!

ఆంజనేయులు వాళ్లింట్లో ఎవరికి ఏ రోగం వచ్చినా, చివరకు తుమ్మినా, దగ్గినా, జలుబు చేసినా కాళ్లో ముల్లు గుచ్చుకున్నా ఏ తలుపో, గోడో పడిపోవడం ఖాయం!

పటిష్టంగా కట్టిన ఆ ప్రహరీ గోడని కూలగొట్టిన ఆంజనేయులు తర్వాత నెలరోజులకి తూర్పువైపు వంపుతిప్పి గోడని మరింత పటిష్టంగా కట్టించాడు. ఆ గోడకి సిమెంటు పూతలు పూయడం, రంగులు వేయడం అయ్యాయి.

మొత్తం పూర్తయిన మూడోరోజే వృద్ధుడైన వాళ్లనాన్నకి పక్షవాతం వచ్చి కాలూ, చేయీ, నోరూ పడిపోయి మంచంలో పడ్డాడు. వాళ్ల కుటుంబంలో ఇంతకు ముందు వచ్చిన రోగాలన్నింటికంటే ఇది పెద్దది.

మరి ఆంజనేయులు ఈసారి ఏం కూలగొట్టాలో...!

*

పంజరం

తాతల కాలం నాటి
తలరాతల్ని
శ్రద్ధగా మోసుకెళ్తున్న
చిన్నారి గాడిద పిల్లలు
భుజంమీది గాయం
మానకముందే
తరగతిగదిలో భేతాళప్రశ్నలు
తెరిచిన పంజరంలో రెక్క తెగిన పక్షికి
స్వేచ్ఛ
ఈతరాని చేపకు వరదనీటి పరీక్ష
పిన్‌డ్రాప్ సైలెన్స్!!!
బెత్తందెబ్బను దాచుకున్న లేతచేయి
కారే కన్నీళ్ళను ఆపేందుకు భయపడ్తోంది
శిథిల కట్టడాల ఆనవాలును
ఓ చిన్నారి స్కేల్ కొలుస్తోంది
పాదుషాల పాదుకల్ని ఎవరు కుట్టారో
ఆ సూది, గుర్తుపట్టి మరీ గుచ్చుకుంటోంది
చెదలు తినగా, మిగిలిన కాగితాల్లో
బడిపిల్లల మేథోమథనం
నేటి బాధలే స్మృతులుగా రేపటి పొరలు
మెరిసే అట్టలోపల నెరిసిన బట్టతలతో
కొంగొత్త సిలబస్
పంతుళ్ళ కోరచూపుల కొలిమిలో
రాటుదేలి, ఇనుపముక్కలౌతారో?
మెదడు కరిగి మరయంత్రాలౌతారో?!
బడి బందిఖానాలో ఖైదుజీవితం బాల్యం.

- పూల రామకృష్ణారావు

సరే, అయితే...

కొత్తగా పెళ్ళయిన రాంబాబు చుట్టంచూపుగా మేనమామ ఇంటికెళ్ళాడు.

మేనమామ భార్య రాధమ్మ "ఏమ్మా, వంటావార్పూ వచ్చా?" అనడిగింది.

రాంబాబు భార్య భారతి వచ్చున్నట్లు తలాడించింది.

రాధమ్మ "నా తల్లే.. అటు ఉద్యోగం చేస్తూనే ఇటు వంటపనులు కూడా నేర్చుకున్నావంటే మెచ్చుకోవాల్సిందే.. ఈ కాలప్పిల్లలు చాలామందికి ఎసట్లో బియ్యం పోయడం కూడా రాదు" అంది.

ఈలోపు రాంబాబు 'హు' అని నిట్టూర్చడంతో "ఏం, రాంబాబూ! అమ్మాయి వంటలెలా వున్నాయి? మమ్మల్నెప్పుడు భోజనానికి పిలుస్తున్నారు?" అనడిగింది.

"జీవితంమీద విరక్తి పుట్టినప్పుడు వద్దురుగానిలే అత్తా" అన్నాడు రాంబాబు.

భారతి కోపంగా చూసింది.

"ఏంటంత మాటన్నావు? తన వంట నీకు నచ్చడంలేదా?"

"నిన్న ఐస్క్రీమని చేసింది, పగలగొట్టుకుని తినాల్సొచ్చింది" చెప్పాడు రాంబాబు.

"అదొక్కటేగా కుదర్లేదు" బుసలుకొడ్తూ అంది భారతి.

"బెండకాయ వేపుడు కసకసలాడ్తూ పచ్చిముక్కలు తింటున్నట్లే వుంది.. వంకాయకూర చేస్తే మాడి మసైపోయింది.. ఇలా చెప్పుకుంటూ పోతే..."

"సరే.. అయితే, నా చెత్తవంట తినాల్సిన దౌర్భాగ్యమెందుగ్గానీ, రేపట్నుండీ నేను పేపరు చదువుకుంటూ కూర్చుంటాను, తమరు వంట చేయండి" అంది భారతి తాపీగా.

- ఎన్నార్

మనసా... తెలుసా?

కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్: 9849130141

హిప్నో కమలాకర్

నాకు ప్రేమంటే ఇష్టం ఉండేది కాదు. అలాంటిది డిగ్రీ ఫస్టియర్‌లో టెన్త్ క్లాస్ చదువుతున్న అమ్మాయిని ప్రేమించాను. నా ప్రేమను ఆమెకు చెప్పాను. 'నువ్వు అందంగా లేవు, నన్ను మర్చిపో' అంది. మొదటిసారి ప్రేమలో ఫెయిల్ అయ్యాను. ఫస్టియర్ కూడా ఫెయిల్ అవుతానని బాధతో చనిపోవాలని నిర్ణయించుకున్నాను. ఆమె నా దగ్గరకు వచ్చి 'పరీక్షలు బాగా వ్రాయి' అని చెప్పి వెళ్ళిపోయింది. ఫస్ట్ ఇయర్ పాస్ అయ్యాను. నా ప్రేమను అంగీకరించింది. మా ప్రేమ గురించి ఇంట్లో ఒప్పుకున్నారు. ఆమె తోడు ఉంటే ఏదైనా సాధిస్తాను అనే నమ్మకం కలిగింది. మిగతా రెండు సంవత్సరాలు కూడా బాగా చదివి డిగ్రీ పాస్ అయ్యాను. ఆమె ఇంటర్ చదువుతోంది. కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నఒకర్ని ఆమె ప్రేమిస్తున్నట్లు ఆమె ఫ్రెండ్స్, ఫ్రెండ్స్ చెప్పారు. నిజమా కాదా అనేది ఆలోచించకుండా ఆమెతో వచ్చినట్లు మాట్లాడాను. 'నువ్వు ఎవరు, ఏది చెప్పినా నమ్ముతావు, కొంచెం కూడా ఆలోచించవు నన్ను మర్చిపో' అంది. ఆమెకు దూరమైతే నేను బ్రతకలేను. కాని నాకు పి.జి. చదవాలని కోరిక. చదువు మీద శ్రద్ధ ఉంది, కాని ఆమె దూరం అయితే చదవలేను. చదివినా పాస్ అవను. ఆమెకు నేను దగ్గరవ్వాలి, పి.జి. చదవాలి. లేకుంటే చనిపోవడమే నాకు పరిష్కారం. దయచేసి నా సమస్యకు పరిష్కారం చూపగలరు.

గణేశ్, చిత్తూరు.

ఏ సమస్యకూ కూడా చావు పరిష్కారం కాదు. ప్రేమకు పునాది పరస్పర విశ్వాసం కలిగి ఉండటం. ఎవరో ఏదో చెప్పారని నువ్వు ఏమాత్రం పరిశీలన చేసుకోకుండా నీ ప్రేమికురాలిని అనుమానించడం, తిట్టడం తప్పు. మీ వయసు యువతీ యువకుల్లో ఉద్వేగాల సామర్థ్యం సమపాళ్ళలో ఉండదు. కొంతమందిలో అసూయాద్వేషాలు కూడా ఎక్కువగా ఉంటాయి. ఆమె స్నేహితులు, నీ స్నేహితులు కూడా మీ ఇద్దరి ప్రేమ విషయంలో అసూయ చెందేవారు అయ్యుంటారు. దానిమూలంగా గోరంతలు కొండంతలు చేసి మీ ప్రేమానుబంధానికి విఘాతం కలిగించేప్రయత్నం చేశారు. పైగా ఆమె తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడిందనేది నీ స్నేహితులు చేస్తోన్న ఆరోపణ. ఒక విద్యార్థినిగా సబ్జెక్టుపరమైన సమస్యలు తీర్చుకునే నేపథ్యంలో ఆమె చనువుగా మాట్లాడుతూ ఉండొచ్చు. దాన్ని ఫ్రెండ్స్ వక్రీకరించి ఉండొచ్చు. జరిగిన దానికి ఆమెకు క్షమాపణ చెప్పు. తిరిగి ఆమె విశ్వాసం పొందడానికి ప్రయత్నం చెయ్యి. ఈ నేపథ్యంలో చదువును నిర్లక్ష్యం చేస్తే అసలుకే నష్టం జరిగే అవకాశం ఉంటుంది, జాగ్రత్త!

నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నా. నా లక్ష్యం ఐపియస్. నిజానికి నా తల్లితండ్రులు టెన్త్‌వరకు మాత్రమే చదివించారు. గుమాస్తాగా చేర్పించారు. కాని నాలక్ష్యం కోసం నేను ఒక షాపులో గుమాస్తాగా పనిచేస్తూ ఇంటర్‌పాస్ అయ్యాను. కేవలం టెస్ట్ పేపర్స్ చదివి 60 శాతం మార్కులతో పాస్ అయ్యాను. నా వయసు 19 సంవత్సరాలు. నేను అనేక ఒత్తిడిల మధ్య ఉన్నాను. ఇంట్లో ఎప్పుడూ ఏదో గొడవ. తల్లిదండ్రులు కొట్టుకోవడం, తిట్టుకోవడం చేస్తుంటారు. రోజంతా కష్టపడి రాత్రి 11 గంటలకు వస్తే వీరి గొడవల మధ్య చదువు మీద ఏకాగ్రత కుదరడం లేదు. తిండి తినాలనిపించడం లేదు. నేను నిద్రించేటప్పటికి రాత్రి 12 గంటలు దాటుతోంది. మేల్కొనేప్పటికి ఉదయం 8 గంటలవుతోంది. చదవడానికి సమయం ఉండటంలేదు. చదువు మీద ధ్యాస ఉన్నా చదివే సమయమే లేదు. నా లక్ష్యం సాధించలేనని అనిపిస్తోంది. దయచేసి నేను అలసిపోకుండా ఉండేందుకు మార్గం చెప్పండి.

రామకృష్ణ, గద్వేల్.

మధ్య తరగతి కుంటుంబీకులలో చాలామంది ఎదుర్కొనే సమస్యే ఇది. తల్లిదండ్రులలో ఎవరో ఒకరు సర్దుకుపోయినపుడు సమస్య కొంతవరకు పరిష్కారమవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏ ఒక్కరూ రాజీ పడకపోతే సమస్య మరింత జటిలమవుతుంది. అయితే మీ తల్లిదండ్రులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఇప్పిస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉంటుంది. అయితే అటువంటి వాళ్ళు సైకాలజిస్టులను కలవడానికి ఇష్టపడరు. దీనికి నువు చిన్న నాటకం ఆడాలి. నీకు మానసికంగా తేడాగా అనిపించి సైకాలజిస్టుని కలిసినట్లు...ఆ సైకాలజిస్టు నీ తల్లిదండ్రులు వస్తేనే గాని నీకు చికిత్స చేయనన్నట్లు చెప్పాలి. ఎంత గొడవలు పడే తల్లిదండ్రులైనా కొడుకుకు ఏదో అయిందంటే కంగారు పడతారు. సైకాలజిస్టును కలవడానికి సుముఖత చూపిస్తారు. సైకాలజిస్టుతో మొత్తం వ్యవహారం ముందుగానే చెప్పడం వలన సైకాలజిస్టు "నీ మానసిక అనారోగ్యానికి వారే కారణమని, వారి ప్రవర్తన మార్చుకోకపోతే నీ ఆరోగ్యం బాగుపడదు..." అని చెప్పి వారిని ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు రావడానికి అంగీకరింపచేస్తాడు. దానితో నీ సమస్యకు శాశ్వత పరి ష్కారం ఏర్పడు తుంది.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ శ్రీ హిప్నోకమలాకర్ తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

విజ్ఞాన వీచిక

అవయవాల 'పంట'

ఎస్. వెంకట్రావు

పొలాల్లో కాయగూరలు పండించేట్లు మానవ అవయవాలు పండించి కావలసిన మనిషికి, కావలసిన అవయవాలను అమర్చేస్తుంటే ఎలా ఉంటుంది?.......ఏదో కలల సినిమా చూస్తున్నట్లుంటుంది కదూ? కాని మానవుడు నిన్న కన్న చాలా కలలు నేడు నిజమవుతున్నట్లే, నేడు కంటున్న కలలు రేపు నిజమవుతాయి. నిజానికి మానవ అవయవాలను 'పండించడం' అనే కల ఇప్పటికే సాకారం అవుతోందని ఇటీవల ఈ రంగంలో జరుగుతున్న పరిశోధనలు చెబుతున్నాయి.

అయితే కాయగూరలు పండించడానికి సరైన పొలం కావాలి. ఇక్కడ మానవ అవయవాలు పండించడానికి సరైన జంతువులు కావాలి. తేడా అంతే. ఇటీవలి కాలంలో 'స్టెమ్ సెల్స్'పై జరుగుతున్న పరిశోధనల్లో లభించిన విజయాలు కనుచూపు మేరలోనే 'అవయవాల పెంపకం' నిజం కాబోతోందన్న ఆశలు పెంచుతోంది. 'స్టెమ్ సెల్స్'పై జరుగుతున్న ప్రయోగాలు అనేక అద్భుతాలు సృష్టిస్తుండగా అనేక వివాదాలకు కూడా కారణమవుతున్నాయి. 'స్టెమ్ సెల్స్' అంటే 'ప్రత్యేకత పొందని', 'స్వీయోత్పత్తి లక్షణం గల' కణాలు అని అర్థం. జీవుల శరీరాలు 'కణాలు' (సెల్స్)తో నిర్మితమవుతాయని మనకు తెలుసు. ఒక్కో రకమైన కణాలు ఒక్కో రకం పనులు నిర్వహిస్తాయి. వాటిని కణజాలాలు అంటారు. ఉదాహరణకు చర్మకణాలు, గుండెకణాలు, కండరకణాలు, నాడీకణాలు, రక్తకణాలు... ఇలా. అయితే శరీరంలోని కొన్ని కణాలు ఎటువంటి ప్రత్యేక పనీ చేయకుండా తమంత తాము ఉత్పత్తి అవుతూ ఉంటాయి. అంటే ఒక కణం రెండుగా విభజింపబడుతుంది, రెండు నాలుగవుతుంది. ఇలా విభజించబడుతూ, ఎటువంటి ప్రత్యేక విధులు నిర్వహించని కణాలను 'స్టెమ్ సెల్స్' అంటున్నారు. ఇవి జంతువు పిండంలో పెద్దయినాక కూడా ఉంటాయి. మన చర్మం ఎక్కడన్నా కోసుకుపోతే అక్కడ కొత్త కణాలు పుట్టుకొచ్చేది ఈ స్టెమ్ సెల్స్ ద్వారానే.



జంతు పిండాలమీద, ముఖ్యంగా ఎలుకల పిండాల మీద గత ఇరవై సంవత్సరాలుగా జరుపుతున్న పరిశోధనల ఫలితంగా శాస్త్రవేత్తలు 'స్టెమ్ సెల్స్'కు సంబంధించిన చాలా విషయాలు తెలుసుకున్నారు. పిండంలోని 'స్టెమ్ సెల్స్'ను వేరుచేసి పరిశోధనాశాలల్లో పెంచే పద్ధతులు అభివృద్ధి చేశారు. ఇటువంటి పద్ధతుల ద్వారా కండర కణాలను పరిశోధనాశాలలో పెంచి మాంస కండరాలు తయారుచేయవచ్చు. ప్రస్తుతం ఇటువంటి మాంసాన్ని ప్రాథమిక దశలో అభివృద్ధి చేస్తున్నారు. దీన్ని కొందరు 'వెజిటేరియన్ మాంసం' అని కూడా చెబుతున్నారు. వెజిటేరియన్ మాంసాన్ని పూర్తి స్థాయిలో పెంచడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు.

మనుషుల్లో వచ్చే జబ్బులు నయం చేయడానికి ముందు ముందు 'స్టెమ్ సెల్స్' బాగా ఉపయోగపడే సూచనలు కనిపిస్తున్నాయి. ఉదాహరణకు మనిషిలో కాలేయ కణాలు దెబ్బతినిపోయి కాలేయం పనిచేయడం తగ్గిపోతోందనుకోండి ప్రమాదం ముంచుకొస్తున్నట్లే లెక్క. కాలేయం పని పూర్తిగా ఆగిపోతే మనిషి చనిపోతాడు. కాబట్టి మనిషి ఎముకల గుజ్జులోని 'స్టెమ్ సెల్స్' తీసి వాటిని తల్లి గర్భంలో ఉన్న గొర్రె పిండంలోకి ఎక్కిస్తారు. గొర్రె పుట్టినాక దాని కాలేయంలో గొర్రె కాలేయ కణాలతోబాటు, మనిషి కాలేయ కణాలు కూడా ఉంటాయి. 'కణాలు వేరేచేసే యంత్రాల' ద్వారా వాటిని వేరుచేసి మనిషికి అమరిస్తే మనిషి కాలేయం తన స్వంత కాలేయకణాలను స్వీకరించి బలోపేతమవుతుంది. అతని కాలేయం మామూలుగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఈ మొత్తం కార్యం నిర్వహించాలంటే శాస్త్రవేత్తలకు మరి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఇంకా కొంత పరిశోధన చేయాల్సి ఉంటుంది. అయితే అమెరికాలోని నెవాడా యూనివర్శిటీకి చెందిన ఇస్మాయిల్ జంజాని చేసిన పరిశోధన ఇప్పటికే అటువైపు కొన్ని అడుగులు వేసింది. ఇతనితోబాటు అమెరికా, యూరప్, ఇంకా ఇతర దేశాల్లో స్టెమ్ సెల్స్‌పై విస్తృత ప్రయోగాలు జరుగుతున్నాయి. కొత్త కొత్త ఆవిష్కరణలు వెలువడుతున్నాయి.

ఇప్పటికే వైద్యనిపుణులు పలుదేశాల్లో కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు చెప్పిన దాంట్లో కొత్తేముంది అని ఎవరైనా అనుకోవచ్చు. ప్రస్తుతం జరుగుతున్న కాలేయమార్పిడి, ఆ మాటకొస్తే ఇతర అన్నిరకాల అవయవమార్పిడి చికిత్సలకూ, అవయవాలకు సంబంధించిన కణాలు పెంచి మార్పిడి చేయడానికీ చాలా తేడా ఉంది. సాధారణంగా ఒక జాతికి చెందిన అవయవాలను మరోజాతి జంతువులు తిరస్కరిస్తాయి. సాధారణ పద్ధతిలో ఇతర జీవుల కణజాలాలు మరోజీవికి అమరవు. ఒక మనిషి అవయవాలు మరో మనిషికి అమరిస్తే కూడా దాన్ని అనేక సందర్భాల్లో శరీరం తిరస్కరిస్తుంది. అలా తిరస్కరించకుండా ఉండాలంటే జీవితాంతం మందులు వాడాల్సివస్తుంది. మందులు వాడినా కూడా కొన్నాళ్లకు 'పరాయి అవయవాన్ని' శరీరం తిరస్కరించే అవకాశం ఉంది. అయితే ఏ మనిషికైతే అవయవం కావాలో ఆ మనిషి స్టెమ్ సెల్స్ నుండే ఆ అవయవ కణాలను పెంచి వాటిని అతనిలో ప్రవేశపెడితే అతని శరీరం ఆ కణాలను తిరస్కరించదు. ఎందుకంటే అవి 'అతని' కణాలే కనుక. వైద్యశాస్త్రంలో ఈ తిరస్కరణ అనే సమస్యను అధిగమించడానికి ఇస్మాయిల్ చేసిన పరిశోధన బాగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. మానవ అవయవాలకు సంబంధించిన కణాలను ఇతర జంతువుల పిండాల్లో పెంచడం అనే ప్రక్రియ ఇప్పుడు చాలా జోరుగా సాగుతోంది. ఈ రకంగా పెంచిన గుండె కణాలతో మనిషి గుండెను రిపేరు చేయవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తుల పాంక్రియాస్ గ్రంధిని పునరుద్ధరించడం ద్వారా మధుమేహ వ్యాధిని అరికట్టవచ్చు. కాలేయ జబ్బులు లేకుండా చేయవచ్చు. భవిష్యత్తులో కండరాలు, చర్మం, మెదడులోని భాగాలను కూడా రిపేరు చేయవచ్చు. అయితే ఇతర జంతువుల్లో 'పండించిన' మానవ అవయవ కణాలతో రిపేర్లుచేయడానికే ఇంకా చాలాకాలం పడుతుంది. అలాంటప్పుడు పూర్తిగా మానవ అవయవాలే 'పండించాలంటే' ఇంకెంత కాలం పడుతుందో అనుకుంటున్నారా? ఎంతకాలమైనా పట్టవచ్చు. కాని అటువంటి అవకాశం ఉందని ఇప్పుడు తేలింది చూశారా అదే గొప్ప విజయం. బహుళా స్టెమ్ సెల్స్‌పై జరుగుతున్న విస్తృత పరిశోధనలు త్వరలోనే ఈ రంగంలో మరిన్ని విజయాలకూ, అంతిమంగా అవయవాల 'కృత్రిమ ఉత్పత్తి'కీ తప్పక దారితీస్తాయి.

*

కొత్త పుస్తకాలు

వాస్తవిక సామాజిక చిత్రణ - మట్టికథలు



మట్టితో సంబంధమంటే వ్యవసాయంతో సంబంధమే. మట్టి కథలంటే భూమితో ముడిపడిన బతుకుల జీవిత చిత్రణ అనే విషయం సులభంగానే అర్థమవుతుంది. అయితే ఈ మట్టి కథల సంపుటిలోని 21 కథలలో వస్తువు కేవలం భూమి, మట్టి మాత్రమే కాదు, వాటి ఆధారంగా ఏర్పడ్డ సామాజిక సంబంధాలను చాలావరకు ఉన్నదొన్నట్లుగా చూపించడానికి ప్రయత్నం చేశాడు రచయిత. కథాసంపుటి శీర్షిక 'మట్టి కథలు' రచయిత వాస్తవిక దృక్పథాన్ని, సామాజిక సంబంధాలను ఆకాంక్షించే గుణాన్ని పట్టిస్తుంది.

వాస్తవిక దృక్పథంతో రచనలు చేసే చాలామంది కథకులు శిల్పపరమైన కథానిర్మాణం విషయంలో విఫలం అవుతారనే విమర్శ ఉంది. అయితే ఈ రచయితలో అది ఏమాత్రం నిజం కాదు. కథలన్నీ కూడా నిత్యజీవితంలో మనుషుల మధ్య సామాజికంగా ఏర్పడిన వ్యత్యాసాలను అద్దంలా చూపించేవే. ఎక్కడా కూడా రచయిత వాస్తవికతను మరీ అతిశయోక్తిగా చూపించాడు - అనే భావన కలగదు. ఆయా కథలలోని పాత్రల సహజత్వాన్ని పాఠకుడు అనుభవిస్తాడు. 1970 ల నాటి కథల నుండి ఇప్పటి వరకూ రాసిన కథలు ఈ సంపుటిలో ఉన్నాయి. కరువు, దొరతనం, పేదరికం, దళితుల అణిచివేత, నీటి సమస్యలాంటివి కొన్ని ఈ కథలలో ప్రధాన వస్తువులు. ఆయా కథల్లోని పాత్రల్లో రచయిత ఎక్కడా తను వ్యాఖ్యానిస్తున్నట్లు కనిపించడు. కొన్ని రకాల వస్తువులను రచయిత భిన్నంగా చిత్రించాడా అన్పిస్తుంది.

'రాళ్ళవాన' కథలో చాన్నాళ్ళుగా వర్షాభావంవల్ల కరువు అనుభవించిన రైతులకు ఆ సంవత్సరం వర్షం కరుణించడంతో పంటలు వేసుకుంటారు. తీరా కోతకు వచ్చే తరుణంలో అకాల వడగళ్ళ వర్షం కురిసి చేతికొచ్చిన పంట కాస్తా సర్వనాశనం అయిపోతుంది. ఈ విషయాన్ని కథలో ఒకవైపు రైతుకోణం నుంచి రచయిత చెప్పాడు. మరోకోణంలో కూలీల గుంపుకు నాయకత్వం వహించే పోచమ్మను సంతోషంగా ఇల్లలికి ముగ్గులేసుకోవడం చూపిస్తాడు. వడగళ్ళ వానతో రాలిపోయిన వడ్లగింజలను వరి గుబుర్ల మధ్య నుండి నేర్పుగా తీయడంలో పోచమ్మ దిట్ట. ఆ నేర్పుద్వారా రైతుల పొలాల్లోని వడ్లను చెరిసగం వంతున తీసుకుని పోచవ్వ లాభపడటాన్ని చిత్రిస్తాడు. ఒకపక్క రాళ్ళవానతో రైతులు నష్టపోయి విషాదకర పరిస్థితిలో ఉంటే ఆ విపత్కర పరిస్థితి పోచవ్వకు లాభం చేకూర్చేదిగా రచయిత చూపించాడు. ఈ కథ చదివిన పాఠకుడికి 'ఇల్లు కాలి ఒకడేడుస్తుంటే బీడీకి నిప్పు దొరికిందని ఒకడు సంతోషించాడట' అనే సామెత గుర్తుకురాక తప్పదు. కాని నిజానికి ఇది వాస్తవికతను ప్రతిబింబిస్తుంది. అయితే రచయిత కథను సహజంగా మలిచిన తీరు పాఠకుడిని కథలో లీనమయ్యేలా చేస్తుంది. రచయిత శైలి చాలా సరళంగా ఎక్కడా దాపరికం లేకుండా సాగిపోతుంది. కథ చెప్పేతీరు పాఠకుడిలో ఆసక్తిని కల్గిస్తుంది.

నిత్యం గ్రామాల్లో మనకు తరచూ ఎదురయ్యే మనుషులే ఈ కథల సంపుటిలోని కథలలో ప్రత్యక్షమవుతుంటారు. 'నాగులు' మరో మంచి కథ. కథలో కోటప్ప భార్య బాలింత జబ్బుతో చనిపోతుంది. పుట్టిన బిడ్డకు పాలు పట్టించడం భిక్షవృత్తిలో ఉన్న కోటప్పకు పెద్ద సమస్య అయిపోతుంది. భిక్షకు వెళ్ళిన కోటప్పకు ఇంత అన్నం పెడతారు గాని తల్లిలేని బిడ్డకు ఇన్ని పాలు పోయండమ్మా అని అడిగితే ఎవరూ పోయరు పైగా తిట్టిపోస్తారు. ఇక లాభం లేదనుకున్న కోటప్ప తన అయ్య ఎప్పుడో పక్కన పడేసిన పాముల బుట్టను, నాగస్వరాన్ని తీసి వాటితో బయలుదేరుతాడు. పాముకు కోరలు తీయలేదు అని చెప్పి బుట్ట మూత తీయకుండానే పాము పేరు చెప్పి తన బిడ్డకు పాలుసంపాదిస్తాడు. ఈ కథను చాలా ఆసక్తి కరంగా రచయిత మలిచాడు. ఈ సంపుటిలోని కథలన్నీ కూడా కాస్తంత భిన్నంగా కనబడుతూ రచయితను ప్రత్యేకంగా మనముందు నిలబెడతాయి. మరీ ముఖ్యంగా ప్రధాన జీవన స్రవంతికి దూరంగా ఉండే భిక్షుకవృత్తి గురించి, బొందలగడ్డలో శవాలను కాల్చేవారి గురించి, ఇలా సమాజానికి అతి దిగువన ఉండేవారి జీవిత కథలు రాయడంలో రచయిత అవగాహన అభినందనీయమైనది.

ఆకర్షణీయమైన, అర్థవంతమైన ముఖచిత్రం సంపుటిలోని కథల సారాంశాన్ని ప్రతిబింబించేదిగా ఉంది. ఎప్పటినుండో కథలు రాస్తున్నా తక్కువగా రాస్తున్న ఈ రచయితది మొదటి కథా సంపుటం ఇది. ఏ వస్తువును గురించైనా సులభంగా రాయగలిగే లక్షణాలు గల ఈ రచయిత విరివిగా కథలు రాయాల్సిన అవసరం ఉంది.

- వొరప్రసాద్

(మట్టి కథలు కథల సంపుటి
మేరెడ్డి యాదగిరి రెడ్డి పేజీలు: 118, వెల రూ. 40/-,
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్, చిక్కడపల్లి, హైదరాబాద్
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్)

మహనీయుల మహితోక్తులు

పిరాట్ల వెంకట శ్రీధర్

వెల : 50/-, పేజీలు : 80

ప్రతులకు : కె. లక్ష్మయ్య, శ్రీ విద్యా బుక్ డిపో, ఆర్య సమాజ్ భవన్ ఎదురుగా, సుల్తాన్ బజార్, హైదరాబాద్.



హృదయ ఘోష

....మల్లయ్య

వెల : 25/-,

పేజీలు : 30

ప్రతులకు :

నవోదయ, విశాలాంధ్ర,

ప్రజాశక్తి బుక్ హౌస్‌లలో ...



ఆలూ రోల్స్

కావలసిన పదార్థాలు

ఉడికించిన బంగాళాదుంప ముద్ద	:	ఒక కప్పు
పన్నీర్	:	కప్పు
ఉల్లిపాయల తరుగు	:	కప్పు
పచ్చిమిర్చితరుగు	:	పావు కప్పు
కొత్తిమీర తరుగు	:	అర కప్పు
పుదీనా	:	స్పూన్
మిరియాల పొడి	:	స్పూన్
ఉప్పు	:	తగినంత
బ్రెడ్	:	ఒక ప్యాకెట్ (చిన్నది)
నూనె	:	సరిపడ
సేమ్యా	:	అర కప్పు

తయారుచేసే పద్ధతి

ముందుగా ఉడికించిన బంగాళా దుంపలను ఒక గిన్నెలోనికి తీసుకుని మెత్తగా చిదుముకోవాలి దీనిలో బ్రెడ్, నూనె, సేమ్యా తప్ప మిగిలినవన్నీ వేసుకొని బాగా కలుపుకోవాలి. తరువాత ఒక్కొక్క బ్రెడ్ స్లైస్‌ను తీసుకుని చివరలు కట్‌చేసి నీటిలో ముంచి తీసి, నీరు పిండేసి పరిచి ఇందాక సిద్ధంగా వుంచుకున్న బంగాళాదుంప ముద్దను పరిచి రోల్ చేసుకోవాలి. పైన సేమ్యా అద్దాలి. అన్నిటినీ ఇలాగే చేసిపెట్టుకుని నూనెలో వేసి ఎర్రగా వేయించి తీయాలి. ఇవి సాస్‌తో తింటే రుచిగా వుంటాయి.

- జ్యోతి

రుచి

ఆపిల్ బ్రెడ్ మీఠా

కావలసిన పదార్థాలు

బ్రెడ్ పొడర్	:	రెండు కప్పులు
పంచదార పొడి	:	ఒక కప్పు
ఆపిల్ గుజ్జు	:	ఒక కప్పు
నెయ్యి	:	పావు కప్పు

తయారుచేసే పద్ధతి

ముందుగా బ్రెడ్ స్లైసెస్‌ను అంచులు తీసేసి మిక్సీలో వేసి పొడర్ చేసుకోవాలి. తరువాత పంచదారను పొడి చేసుకుని యాపిల్స్‌ను కడిగి తుడిచి పై చెక్కు తీసేసి ముక్కలు చేసి గ్రైండ్‌చేసుకోవాలి. ఈ గుజ్జులో సగం కప్పు పంచదార పొడి వేసి పొయ్యిమీద పెట్టి దగ్గరగా అయ్యాక దించుకోవాలి. బాండీలో నెయ్యివేసి బ్రెడ్ పొడర్‌ను వేయించి మిగతా పంచదార పొడి వేసి కొద్దిసేపుంచి దించుకోవాలి. ఒక అంచున్న ప్లేట్ తీసుకుని సగం పొడర్ వేసి దానిమీద ఆపిల్ గుజ్జు పరిచి మళ్లీ పైన మిగతా బ్రెడ్ పొడర్‌ను పరవాలి. ఇప్పుడు విటిని ఫ్రిజ్‌లో ఓ నాలుగు గంటపాటు వుంచి బయటకు తీసి, కావలసిన విధంగా ముక్కలు కోసుకుని తినాలి. ఇది కేక్ మాదిరిగా చాలా రుచిగా వుంటుంది.

కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూ ఇలాగే కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్:

కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : సిహెచ్ రంగనాథ్

వయసు : 14 సం॥

చదువు : 9వ తరగతి

లక్ష్యం: సినిమాల్లో నటించడం

హాబీలు: కలంస్నేహం చేయడం, కథలు రాయడం, పుస్తకాలు చదవడం.

చిరునామా : సిహెచ్ రంగనాథ్, సన్నాఫ్ శివనాన్‌కర్, హౌస్ నం.10-331, మాగ్బుల్ బాషా హాస్పిటల్ ఎదురు, మార్కాపురం, ప్రకాశం జిల్లా. 523 316.

పేరు : జి.సచిన్ చక్రవర్తి

వయసు : 15 సం॥

చదువు : 10వ తరగతి

లక్ష్యం: వెటర్నరీ డాక్టర్ అవడం

హాబీలు: మహనీయుల జీవిత చరిత్రలు చదవడం, ఆడడం.

చిరునామా : జి.సచిన్ చక్రవర్తి, సన్నాఫ్ లక్ష్మయ్య, 10వ తరగతి, 'బి' సెక్షన్, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల, శాయంపేట (పోస్ట్ & మం), వరంగల్ జిల్లా. 506 319.

పేరు : వెలగా రవిభరత్

వయసు : 15 సం॥

చదువు : 10వ తరగతి

స్కూలు: జడ్.పి.హైస్కూల్

లక్ష్యం: భౌతిక, రసాయన శాస్త్రాలు బాగా చదివి, ఉన్నత శిఖరాలు అధిరోహించడం.

హాబీలు: టీవీ చూడడం, క్రికెట్ ఆడడం, పుస్తకాలు చదవడం.

చిరునామా : వి.రవిభరత్, సన్నాఫ్ కొండబాబు, సుందరయ్యకాలనీ, గాజువాక, విశాఖపట్నం-44.

పేరు : ఎల్.సాయికుమార్

వయసు : 12 సం॥

చదువు : 6వ తరగతి

స్కూలు: శ్రీ సరస్వతి శిశుమందిర్

లక్ష్యం: డాక్టర్ అవడం

హాబీలు: క్రికెట్, క్యారమ్స్, చెస్ ఆడడం.

చిరునామా : ఎల్.సాయికుమార్, సన్నాఫ్ రామచంద్రయ్య, నర్కూడ (గ్రా), శంషాబాద్ (మం), రంగారెడ్డి జిల్లా.

పేరు : బహునూతల మహేష్‌బాబు

వయసు : 6 సం॥

చదువు : యు.కె.జి

స్కూలు: శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

లక్ష్యం: లాయర్ అవడం

హాబీలు: చెట్లు పెంచడం, డిస్కవరీ ఛానల్ చూడడం.

చిరునామా : బి.మహేష్‌బాబు, సన్నాఫ్ శ్రీనివాసరావు, డోర్ నెం.1.16.18, బరంపేట, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

పేరు : బైరపాక విఘ్నేష్

వయసు : 14 సం॥

చదువు : 9వ తరగతి

స్కూలు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

లక్ష్యం: లాయర్ అవడం

హాబీలు: డ్రాయింగ్ వేయడం, ప్రజాశక్తి చదవడం.

చిరునామా : బి.విఘ్నేష్, సన్నాఫ్ యాదయ్య, ఇందిరానగర్ కాలనీ, మాటూరు (గ్రా), ఆలేరు (మం), నల్గొండ జిల్లా. 508 286.



పేరు : జి.శివగణేష్

వయసు : 7 సం॥

చదువు : 2వ తరగతి

స్కూలు: లయోలా యు.పి స్కూల్

హాబీలు: టీవీ చూడడం, ఆటలు ఆడడం

చిరునామా : జి.శివగణేష్, సన్నాఫ్ కృష్ణమోహన్, తిరువూరు (పోస్ట్), రాజుపేట, కృష్ణా జిల్లా. 521 235.